RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 174 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

ఆదివారం 23, అక్టోబర్ 2022



మారిన జీవనశైలితోనే క్యాన్సర్ 2లో



పెట్రో ధరలతో సామాన్యుడి నడ్డి విరిచారు 5లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

# కోవర్టులపై నిఘా..!

## మునుగోడుపై బిజెపి మరింత సీరియస్

## కోవర్టులపై కన్నేసిన కమలనాధులు

## మునుగోడలో గెలుపే లక్ష్యంగా మారిన వ్యూహం

**హైదరాబాద్,అక్టోబర్22(ప్రజామంటలు):** మునుగోడు ఉప ఎన్నికను బీజేపీ కేంద్ర నాయకత్వం సీరియస్ తీసుకున్నట్లు కనిపిస్తోంది. టిఆర్ఎస్ వ్యూహాలకు ప్రతి వ్యూహాలను సిద్ధం చేసుకుంటోంది. నవంబర్ మూడో తేదీన పోలింగ్ జరగనుండగా, నవంబర్ ఒకటో తేదీ సాయంత్రంతో ప్రచారం ముగుస్తుంది. ప్రచార గడువు ముగిసే వరకు ఎలక్షన్ క్యాంపెయిన్ పైనే దృష్టి సారించాలంటూ కేంద్రనాయకత్వం బీజేపీ రాష్ట్ర నేతలకు ఆదేశాలు జారీచేసింది. నవంబర్ ఒకటో తేదీ సాయంత్రం వరకు ఏ ఒక్క నాయకుడూ హైదరాబాద్ కు రావొద్దని తెలంగాణ కమలం నేతలకు అధిష్టానం అల్టిమేటం జారీ చేసింది. కీలక నాయకులతో పాటు నియోజకవర్గ స్థాయి నాయకులు కూడా ప్రచారానికే పూర్తి సమయం కేటాయించాలని ఆదేశించింది. రాత్రి కూడా మునుగోడులోనే బస చేయాలని నాయకులను ఆదేశించింది. పార్టీలో చేరికట కన్నా మునుగోడు ప్రచారం పైనే దృష్టి సారించాలని స్పష్టం చేసింది. హైదరాబాద్‌లో ఉన్న నాయకులంతా తక్షణమే మునుగోడు వెళ్లాలని ఆదేశించింది. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో బీజేపీ స్టీరింగ్ కమిటీలో ఉన్న ఇద్దరు నాయకులు టీఆర్ఎస్‌లో చేరడంతో ఉప ఎన్నికలో కమలనాథులు మిగతా... 5లో




# భారత్ జోడోకి సర్వం సిద్ధం


## నేడు తెలంగాణలో ప్రవేశించనున్న జోడో యాత్ర

## రాహుల్‌కు ఘనంగా స్వాగతం పలకనున్న కాంగ్రెస్ శ్రేణులు

## భారీగా ఏర్పాట్లు చేసిన టీపీసీసీ నేతలు

**హైదరాబాద్,అక్టోబరు 22(ప్రజామంటలు):** రాహుల్ జోడో యాత్ర ఆదివారం తెలంగాణలో ప్రవేశించనుంది. ఆయనకు ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాహుల్ భారత్ జోడో యాత్ర.. ఆదివారం తెలంగాణలోకి ప్రవేశించనుంది. కర్ణాటకలోని రాయ్‌చూర్ నుంచి కృష్ణా నది బ్రిడ్జి మీదుగా నారాయణ్‌పేట జిల్లాలోకి ప్రవేశించనున్న రాహుల్.. తొలి రోజు 18 కిలోమీటర్ల మేర నడిచి మక్తల్ చేరుకుంటారు. సోమ, మంగళ, బుధ వారాల్లో పాదయాత్రకు విరామం ఇచ్చిన నేపథ్యంలో రాహుల్ ఢిల్లీ వెళ్లనున్నారు. దీపావళి పర్వదినంతోపాటు ఏఐసీసీ అధ్యక్షుడిగా మల్లికార్జున ఖర్గే బాధ్యతలు స్వీకరించే కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. తిరిగి 26న ప్రారంభం కానున్న రాహుల్ పాదయాత్ర.. దేవరకొండ, మహబూబ్‌నగర్, షాద్‌నగర్, హైదరాబాద్ మీదుగా నవంబరు 3 నాటికి సంగారెడ్డి చేరుకుంటుంది. నవంబర్ 4న విరామం ఇచ్చి.. 5న జోగిపేటలో ప్రారంభం కానున్న పాదయాత్ర.. 6న జుక్కల్‌కు చేరుకుంటుంది.

న జుక్కల్ చౌరస్తా నుంచి బయలుదేరి.. మహారాష్ట్రలోకి ప్రవేశిస్తుంది. కాగా, ఈ నెల 23 నుంచి నవంబరు 7 వరకు తెలంగాణలో రాహుల్ పాదయాత్ర కొనసాగనున్న నేపథ్యంలో ఏఐసీసీ ముఖ్య నేతలందరూ హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ నెల 26 నుంచి జరిగే పాదయాత్రలో మిగతా... 2లో







# మాఫియా డబ్బుతో నేతల కొనుగోళ్లు

- కాంగ్రెస్‌తో కెసిఆర్ రహస్య మంతనాలు
- బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు

**నల్లగొండ,అక్టోబర్22(ప్రజామంటలు):** మాఫియాల నుంచి వచ్చిన డబ్బులతో సంతలో గొర్రెలను కొనుగోలు చేసినట్టు నాయకులను కొంటున్నారని ఎమ్మెల్యే రఘునందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడు బీజేపీ కార్యాలయంలో మిగతా... 2లో





# దేశంలో రానున్న కాలంలో పదిలక్షల ఉద్యోగాలు

- రోజ్‌గార్ మేళాను ప్రారంభించిన ప్రధాని మోడీ
- ఉపాధి, స్వయం ఉపాధిని మెరుగుపర్చామని వెల్లడి
- ఎంపికైన 75,226 మంది యువకులకు నియామక పత్రాలు

**న్యూఢిల్లీ,అక్టోబర్22(ప్రజామంటలు):** దేశ వ్యాప్తంగా రానున్న 18 నెలల కాలంలో 10 లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రోజ్ గార్ మేళాను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించారు. మొదటి దశలో ఎంపికైన 75,226 మంది యువకులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ.. గత ఎనిమిదేళ్ల కాలంలో యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చామన్నారు. రోజ్ గార్ మేళా ద్వారా ఏడాడిన్నర కాలంలో పది లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ యువతకు వివిధ రంగాల్లో ఎన్నో అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. తమ సంకల్పంలో నూతన ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు, రైతులు అంతా భాగస్వామ్యం కావాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. దేశంలో యువశక్తి గణనీయంగా ఉందన్నారు. దేశంలోని యువతకు ఈరోజు ఎంతో ముఖ్యమైన దన్నారు. ఈరోజు కేంద్రప్రభుత్వం 75వేల మందికి పైగా యువతకు ఉద్యోగ నియామక పత్రాలను అందించిందన్నారు. ముద్రా యోజన కింద బ్యాంకుల ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు రుణాలిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర తెలిపారు. రూ.20 లక్షల వరకు ఈ పథకం ద్వారా బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. మిగతా... 2లో

## ఎనిమిదేళ్లలో ఎన్నో అద్భుతాలు


# సాధించాం

- అన్నివర్గాల అభివృద్ధి సంక్షేమం దిశగా తెలంగాణ
- నల్లగొండ ఫ్లోరైడ్‌ను తరిమి కొట్టిన ఘనత మాది
- లారీ ఓనర్స్, డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్

**రంగారెడ్డి,అక్టోబర్22(ప్రజామంటలు):** రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధే టీఆర్ఎస్ లక్ష్యమని మంత్రి కేటీఆర్ అన్నారు. ఎనిమిదేళ్లుగా కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాకముందు, వచ్చిన తర్వాత రాష్ట్రంలో చాలా మార్పులు జరిగాయన్నారు. అభివృద్ధి విషయంలో ప్రపంచ దేశాలతో హైదరాబాద్ నగరం పోటీ



పడుతోందని, అందుకు తాను గర్వపడుతున్నట్లు చెప్పారు. మన్నెగూడలో లారీ ఓనర్స్, డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కేటీఆర్.. మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఒకప్పుడు ఫ్లోరోసిస్ వ్యాధితో ప్రజలు జీవచ్ఛవాలుగా మారిపోయారని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజలు ఫ్లోరోసిస్ వ్యాధితో బాధపడుతుంటే కేసీఆర్ తట్టుకోలేకపోయారని మిగతా... 2లో




# పవన్ కళ్యాణ్‌కు మహిళా కమిషన్ నోటీసు

- మూడు పెళ్లిళ్లు..స్టెప్నీ వ్యాఖ్యలపై మండిపాటు
- వివరణ ఇచ్చి మహిళలకు క్షమాపణలు చెప్పాల్సిందే
- మహిళా కమిషన్ అధ్యక్షురాలు వాసిరెడ్డి పద్మ డిమాండ్

**అమరావతి,అక్టోబర్22:** జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మూడు పెళ్లిళ్ల వ్యాఖ్యలపై ఏపీ మహిళా కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం మిగతా... 2లో

## ప్రజానాడి







## రాజకీయ ప్రయోజనాల కోసమే...

# రాజగోపాల్ రాజీనామా

- మునుగోడు ఉప ఎన్నికను అనివార్యం చేసిన బిజెపి
- బీజేపీకి కేసీఆర్ భయం పట్టుకుంది
- మీట్ దప్రెస్‌లో మంత్రి జగదీశ్వర్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్22(ప్రజామంటలు):** రాజకీయ ప్రయోజనాల కోసమే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, మునుగోడుకు ఉప ఎన్నిక తీసుకొచ్చారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. మునుగోడులో బీజేపీ గెలవదు అని తేల్చిచెప్పారు. కేంద్రంలో మోదీ ఇమేజ్ కూడా రోజురోజుకు తగ్గుతుందన్నారు. బీజేపీకి కేసీఆర్ భయం పట్టుకుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు లేకుండా చేసి మూడోసారి కూడా గెలవాలని బీజేపీ ప్రయత్నం చేస్తుందని మండి పడ్డారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మంత్రి జగదీశ్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణకు కేసీఆర్‌ను పరిమితం చేసేలా కుట్రలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. పక్క రాష్ట్రాల రైతులు తమ గ్రామాలను తెలంగాణలో కలపాలని కోరుతున్నారు. గుజరాత్‌లో మోటార్లకు మీటర్లు పెట్టారు. గత మిగతా... 2లో

## బ్రిటన్ ప్రధాని రేసులో

# మళ్లీ సునాక్



- అనూహ్యంగా ముందు వరసలో రిషి
- మరోమారు ప్రయత్నాలు చేస్తున్న బోరిస్ జాన్సన్

**లండన్,అక్టోబర్22(ప్రజామంటలు):** ప్రధాని లిజ్ ట్రస్రాజీనామాతో బ్రిటన్‌లో మళ్లీ రాజకీయ సంక్షోభం నెలకొన్న క్రమంలో రిషి సునాక్ పేరు మళ్లీ ముందు వరసలో చేరింది. మళ్లీ ప్రధాని పదవికి సునాక్ ప్రధాన పోటీదారుగా మారారు. బోరిస్ జాన్సన్ రాజీనామా తర్వాత జరిగిన కన్జర్వేటివ్ పార్టీ ఎన్నికల్లో భారత సంతతికి చెందిన రిషి సునాక్పై విజయం సాధించిన లిజ్ ట్రస్.. ప్రధాని పీఠాన్ని అధిరోహించారు. అయితే, తన విధానాలతో అన్ని వర్గాల నుంచి మిగతా... 2లో

## కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో

# రూ.70 వేల కోట్ల అవినీతి

- విచారణలో బయటపడుతుందన్న షర్మిల

**హైదరాబాద్,అక్టోబర్22(ప్రజామంటలు):** కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో దేశంలోనే అతిపెద్ద స్కామ్ జరిగిందని వైఎస్సార్టీపీ చీఫ్ వైఎస్ షర్మిల ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మాణంలో దాదాపు రూ.70 వేల కోట్ల అవినీతి జరిగిందని అన్నారు. కాళేశ్వరం అవినీతిపై దర్యాప్తు జరుపుతామని సీబీఐ, కాగ్ హామీ ఇచ్చాయని షర్మిల చెప్పారు. రాష్ట్రంలో భారీ అవినీతి మిగతా... 2లో



## మాఫియా డబ్బుతో నేతల కొనుగోళ్లు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడిన రఘునందన్ రావు ..టీఆర్ఎస్ కు ప్రజలు తగిన బుద్ది చెబుతారన్నారు. వారం రోజులపాటు ఢిల్లీలో మకాం వేసిన సీఎం కేసీఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్దలతో రహస్య మంతనాలు జరిపింది నిజం కాదా అని రఘునందన్ రావు నిలదీశారు.సమయం సందర్భం వచ్చినప్పుడు రెండు పార్టీల మధ్య మధ్యవర్తిత్వం నడిపింది ఎవరెవరే ప్రజల ముందు ఉంచుతామన్నారు. టీఆర్ఎస్, కాంగ్రెస్ పై దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యే రఘునందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇక ఏ ఎన్నిక రాగానే అధికార పార్టీకి అభివృద్ధి గుర్తుకు వస్తుందని ఆరోపించారు. తోటపల్లి లో రిజర్వాయర్ రైతుల వద్దంటే బలవంతగా శంకుస్థాపన చేసిన సీఎం.. ఇప్పుడు ఆ ప్రాజెక్ట్ ఎక్కడికిపోయిందని ప్రశ్నించారు. ఇన్నాళ్లు మునుగోడును ఎందుకు పట్టించుకోలేదన్నారు. ఈ నియోజకవర్గానికి తాగు, సాగునీరు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వ్యక్తులపై తప్పుడు ప్రచారం చేసి టీఆర్ఎస్ లబ్ది పొందాలనే ప్రయత్నిస్తుందని ఆరోపించారు. నాయకులను వస్తుంటారు పోతుంటారు.. కానీ ప్రజలు మాత్రం శాశ్వతం అని వారు ఎక్కడికి పోరన్నారు. మునుగోడులో రూ.1000 కోట్లు పంచి అయినా సరే టీఆర్ఎస్ గెలవాలని విశ్వప్రయత్నం చేస్తుందని రఘునందన్ రావు అన్నారు. టీఆర్ఎస్ లో ఎమ్మెల్యేలు బీజేపీతో టచ్ లో ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. చౌటుప్పల్ నుంచి సంస్థాన్ నారాయణపురం రోడ్డును 2014లో కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మంజూరు చేసినట్టు తెలిసింది. ఇప్పటి వరకు ఆ రోడ్డును ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. హుజూరాబాద్ లో కూడా దళిత బంధు ఆపడానికి బీజేపీ నేతలు రాయని ఉత్తరాన్ని ఇచ్చినట్టు తప్పుదోవ పట్టించారు.అక్కడ టీఆర్ఎస్ ఆటలు సాగలేదు. ఇప్పుడు మునుగోడులో గొర్రెల పంపిణీ విషయంలో కూడా ఇలానే జరుగుతుందన్నారు..ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు. మాఫియా నుంచి వచ్చిన డబ్బులతో సంతలో గొర్రెలను కొనుగోలు చేసినట్లు నాయకులను కొంటున్నారని రఘునందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడు బీజేపీ కార్యాలయంలో మాట్లాడిన రఘునందన్ రావు ..టీఆర్ఎస్ కు ప్రజలు తగిన బుద్ది చెబుతారన్నారు. వారం రోజులపాటు ఢిల్లీలో మకాం వేసిన సీఎం కేసీఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్దలతో రహస్య మంతనాలు జరిపింది నిజం కాదా అని రఘునందన్ రావు నిలదీశారు.సమయం సందర్భం వచ్చినప్పుడు రెండు పార్టీల మధ్య మధ్యవర్తిత్వం నడిపింది ఎవరెవరే ప్రజల ముందు ఉంచుతామన్నారు. బీజేపీని దెబ్బతీయడానికి కాంగ్రెస్ కు అయ్యే ఎన్నికల ఖర్చును మొత్తం టీఆర్ఎస్ భరిస్తుందనే హామీ హస్తం పెద్దలకు ఇచ్చారా లేదా అని ప్రశ్నించారు. మునుగోడులో ఓడిపోతామనే భయంతోనే ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు సోషల్ మీడియా లో తప్పుడు ట్రోల్స్ చేస్తున్నారని మండిపడ్డారు. ఇకపోతే ఢిల్లీలో జరిగిన లిక్కర్ స్కామ్ హైదరాబాద్ కు వచ్చిందని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు పేర్కొన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ నాయకులతో సీఎం కేసీఆర్ మంతనాలు జరిపినట్లు తమ వద్ద సమాచారం ఉందన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల మీద చేసే కక్ష సాధింపు చర్యలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో ధర్మం వైపు నిలబడాలని సూచించారు. కరీంనగర్, రంగారెడ్డి, వరంగల్, నల్గొండ జిల్లాల నుంచి ఇద్దరు చొప్పున అధికార పార్టీ ఎమ్మెల్యేలు బీజేపీలోకి వస్తున్నారన్నారు. మునుగోడు ఎన్నిక తరువాత బీజేపీ లోకి వస్తారన్నారు. తప్పుడు సోషల్ మీడియా లో ప్రచారం చేసిన వాళ్లపై పరువు నష్టం దావా వేస్తున్నట్లు రఘునందన్ రావు పేర్కొన్నారు.

## పవన్ కళ్యాణ్‌కు మహిళా కమిషన్ నోటీసు

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. ఈ వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని అలాగే మహిళలకు క్షమాపణ చెప్పాలని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ డిమాండ్ చేశారు. 'జనసేన అధినేత పవన్ చేసిన వ్యాఖ్యలు బాధించాయి. భరణం ఇస్తే భార్యను వదిలించుకోవచ్చని ఆయన చేసిన వ్యాఖ్యలు సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. అలాగే భరణం ఇచ్చి మీరూ మూడు పెళ్లిళ్లు చేసుకోవాలన్న వ్యాఖ్యలను పవన్ ఉపసంహరించుకోవాలి. భార్యను వదిలించుకుంటూ పోతే మహిళలకు భద్రత ఉంటుందా? మహిళలను ఉద్దేశించి స్టెప్నీ అనే పదం ఉపయోగించడం మరింత ఆక్షేపణీయం అన్నారు. ఎవరి జీవితంలో అయినా 3 పెళ్లిళ్లు చేసుకోవాల్సి వస్తే కచ్చితంగా వ్యతిరేక అంశమే. కోట్ల రూపాయల భరణం, విడాకులు ఇచ్చి మీరు చేసుకోండి అనడం సాధారణ విషయం కాదు. ఒక సినిమా హీరోగా, ఒక పార్టీ అధ్యక్షుడిగా మూడు పెళ్లిళ్లపై మీ మాటలు సమాజంపై ప్రభావం చాలా ప్రభావం చూపుతాయి. మీ వ్యాఖ్యలు మహిళల భద్రతకు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్ వివరణ కోసం ఏపీ మహిళా కమిషన్ ఎదురుచూస్తుందని వాసిరెడ్డి పద్మ తెలిపారు. తన మూడు పెళ్లిళ్ల విషయంపై వైస్సార్సీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చే పవన్ ఈ వ్యాఖ్యలు చేశారు. భరణం ఇచ్చి మీరూ మూడు పెళ్లిళ్లు చేసుకోండంటూ వైసీపీ నాయకులపై పవన్ ఇటీవల విరుచుకుపడ్డారు. దీనిపై ఏపీ సీఎం జగన్‌తో పాటు వైసీపీ నాయకులు కూడా గట్టిగా బదులిచ్చారు.

పవన్ వ్యాఖ్యలు మహిళల భద్రతకు ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. తాజాగా మహిళా కమిషన్ కూడా జనసేనాని వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు కూడా జారీ చేసింది. దీనిపై మాట్లాడిన వాసిరెడ్డి పద్మ నోటీసులపై పవన్ వివరణ ఇవ్వకపోతే చూస్తూ ఊరుకోమన్నారు.' పవన్ కళ్యాణ్ క్షమించరాని తప్పు చేశారు. దీన్ని కూడా జనసేన ,టీడీపీ నేతలు సమర్దిస్తున్నారు. మహిళ జీవితాన్నీ భరణంతో వెలకట్టగలరా 3 పెళ్లిళ్లు చేసుకున్న..30 మందితో ఉన్నా వ్యక్తిగత చౌకబారుతనంగా మాట్లాడారు. పెళ్లి అనేది..భార్యాభర్తల బంధం. పవన్ బాద్యతలేకుండా మాట్లాడడపై వివరణ ఇవ్వాలన్నారు. మహిళలకు క్షమాపణ చెప్పి, పవన్ వాఖ్యలను ఉపసంహరించుకోవాలని, రాష్ట్ర మహిళా కమిషన్ నోటీసులకు పవన్ సమాధానం చెప్పాలన్నారు.. వివరణ ఇవ్వకపోతే చూస్తూ ఊరుకోం అని వాసిరెడ్డి పద్మ తెలిపారు.

## రాజకీయ ప్రయోజనాల కోసమే... రాజగోపాల్ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వాలు మునుగోడు ఫ్లోరోసిస్ సమస్యకు పరిష్కారం చూపలేదు. ఆరేండ్లలో తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథతో ఎలోరోసిస్‌కు చెక్ పెట్టింది. నల్గొండ కాంగ్రెస్ నేతలు ఎదిగారు తప్ప అక్కడి సమస్యలు మాత్రం తీర్చలేదు. వ్యక్తుల ప్రాబల్యంతోనే గత ఉప ఎన్నికల్లో గెలిచారు తప్ప బీజేపీతో కాదు. కాంగ్రెస్‌ను దెబ్బకొట్టి ఆ స్థానంలోకి రావాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. ఒక పార్టీలో ఉండి ఇంకో పార్టీతో టచ్‌లో ఉన్నానని చెప్పటం దిగజారుడుతనమని నిప్పులు చెరిగారు. ఒక వ్యక్తిని కొనటానికి మోదీ రూ. 18 వేల కోట్ల కాంట్రాక్ట్ ఇచ్చారు. రూ. 18 వేల కోట్ల కాంట్రా క్ట్ వచ్చిన తర్వాత రాజగోపాల్ రెడ్డి బలమైన అభ్యర్థే.. ప్రజల్లో మాత్రం బలహీన అభ్యర్థి అని విమర్శించారు. మునుగోడులో ఉన్న సమస్యలు తీర్చింది కేసీఆర్ మాత్రమే అని స్పష్టం చేశారు. రాజగోపాల్ రెడ్డికి అవగాహన లేక మాట్లాడుతున్నాడు. పార్టీలో చేరతామని వస్తే ఆహ్వానిం చాల్సిందే అని చెప్పారు. దేశంలో మనువాదం తీసుకొచ్చి ప్రజల్లో వైషమ్యాలు రెచ్చగొట్టేం దుకు బీజేపీ యత్నిస్తుం దన్నారు. బీజేపీని ఓడగొట్టేందుకు టీఆర్ఎస్ పోరాడుతుం దని మంత్రి ఉద్ఘాటించారు. అందుకే కమ్యూనిస్టులు మాతో కలిసి వస్తున్నారు. రాబోయే రోజుల్లోనూ మాతో కలిసి పని చేస్తారని మంత్రి స్పష్టం చేశారు. రాజీనామాతోనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు నమ్మటం లేదు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలే గీటురాయి. ఫలితం రాబోయే సాధారణ ఎన్నికలపై పడుతుంది. మునుగోడులో ఓడిపోతే పదవి నుంచి తీసివేస్తారనే భయం రేవంత్‌కు పట్టుకుంది. ఏడ్చే వారికి ఏం సమాధానం చెప్తాం. బీఆర్ఎస్‌తో తెలంగాణ అస్తిత్వానికి ఏం ప్రమాదం లేదు. వంద శాతం ప్రజల మద్దతు ఏ ప్రభుత్వానికి ఉండదు. మేము ఉద్యమంలో తెచ్చిన ఉప ఎన్నికలకు మునుగోడు ఉప ఎన్నికను పోల్చవద్దు అని మంత్రి జగదీశ్ రెడ్డి సూచించారు.

## బ్రిటన్ ప్రధాని రేసులో మళ్లీ సునాక్

(మొదటి పేజీ తరువాయి)

విమర్శలు ఎదురవడంతో అధికారం చేపట్టిన 45 రోజులకే అనూహ్యంగా ప్రధాని పదవికి రాజీనామా చేశారు. ట్రస్ రాజీనామాతో రిషి సునాక్ మరోసారి ప్రధాని రేసులో నిలిచారు. ప్రధాని అయ్యేందుకు కావాల్సిన అర్హతలను అందుకున్నారు. ఇప్పటికే ఆయనకు వంద మంది ఎంపీలు మద్దతు ఇచ్చారు.

అయితే, మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ మరోసారి ఆ పోస్టుపై కన్నేసినట్లు తెలుస్తోంది. కరీబియన్ దీవుల్లో ఎంజాయ్ చేస్తున్న బోరిస్.. హుటాహుటిన మళ్లీ బ్రిటన్‌కు బయలుదేరారు. ప్రధాని రేసునుంచి తప్పుకోవాలంటూ రిషి సునాక్‌ను కోరినట్లు సమాచారం. కష్టకాలంలో పార్టీని కాపాడుకోవడం చాలా ముఖ్యమని.. ప్రధాని రేసు నుంచి తప్పుకుని తనకు అవకాశం ఇవ్వాలని కోరినట్లు తెలుస్తోంది. పార్టీ నాయకత్వాన్ని చేపట్టాలన్నా, లేక ప్రధాని కావాలన్నా.. కనీసం వంద మంది ఎంపీలు మద్దతు తెలపాలి.

ప్రస్తుతం ప్రధాని రేసులో ఉన్న రిషి సునాక్‌కు వంద మంది ఎంపీలు మద్దతిచ్చారు. ఇక, బోరిస్ జాన్సన్‌కు ఇప్పటి వరకు 44 మంది మద్దతు ఇవ్వగా? పెన్నీ మోర్డాంట్‌కు 21 మంది మద్దతు ఉంది. అయితే ఇప్పటి వరకు సునాక్, జాన్సన్ అధికారికంగా ప్రచారం మొదలుపెట్టలేదు. కానీ వాళ్లకు మాత్రం టోరీ పార్టీ ఎంపీలు మద్దతు ముందే ప్రకటించారు. ముగ్గురిలో రిషి సునాక్‌కు ఎక్కువ మంది మద్దతు లభించడంతో.. ఆయన బ్రిటన్ ప్రధాని రేసులో ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది



### కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో
## రూ.70 వేల కోట్ల అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

జరిగినా వైఎస్సార్టీపీ తప్ప ఇంకే పార్టీ ఆ అంశంపై ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్ట్‌ను రూ.38 వేల కోట్లతో చేపడితే.. ప్రాజెక్ట్ రీడిజైన్ పేరుతో సీఎం కేసీఆర్ భారీ అవినీతికి పాల్పడ్డారని షర్మిల విమర్శిం చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జాతీయస్థాయిలో అవినీతి జరిగిందని మండిపడ్డారు. ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్, మేఘా కృష్ణారెడ్డి తోడు దొంగలైతే.. బండి సంజయ్, రేవంత్ రెడ్డి జీతగాళ్లని షర్మిల కామెంట్ చేశారు. ప్రాజెక్ట్‌లో జరిగిన అవినీతిపై బండి సంజయ్, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. మేఘా కృష్ణారెడ్డి అనే వ్యక్తి కేసీఆర్, బండి సంజయ్, రేవంత్ రెడ్డి, మీడియా సహా అందరినీ మేనేజ్ చేస్తున్నాడని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందని పదేపదే ఆరోపణలు చేసే బీజేపీ.. కేసీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని షర్మిల ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల డబ్బును కేసీఆర్ బందిపోటులా దోచుకున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం అవినీతిపై కేంద్రం ఎంక్వైరీ కమిషన్ వేయాలని షర్మిల డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ, టీఆర్ఎస్ ఒక్కటేనని అనుకోవాల్సి వస్తుందని అన్నారు. విభజన హామీలు నెరవేర్చని బీజేపీ మునుగోడులో సిగ్గులేకుండా ఓట్లు అడుగు తోందని షర్మిల అయ్యారు.

## ఎనిమిదేళ్లలో ఎన్నో అద్భుతాలు సాధించాం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. నల్గొండ పరిధిలోని అన్ని గ్రామాల్లో కేసీఆర్ పర్యటించి ప్రజలకు ధైర్యం చెప్పారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఫ్లోరోసిస్ ను తరిమికొట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుని.. ప్రతిపాదికగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. పారిశ్రామికవేత్తల నుంచి మొదలుకొంటే కార్మికులు, శ్రామికుల బాగోగులు చూస్తున్నాం. నాడు ఉద్యమంలో ఉన్న సమయంలో.. మా దోస్తులు అనేవారు. మీకు తెలంగాణ వస్తే ముందుకు తీసుకుపోయే దమ్మున్న నాయకత్వం మీకు ఉందా? అని అడిగేవారు. కానీ



నాలుగేళ్లలో ఫ్లోరోసిస్ ను పూర్తిగా నయం చేశారని చెప్పారు. మిషన్ కాకతీయతో చెరువులు బాగు చేసుకున్నామన్నారు. తెలంగాణ రాకముందు కరెంటు ఉంటే వార్త అని, ఇప్పుడు 15 నిమిషాల పాటు కరెంటు పోతే వార్త అవుతోందన్నారు. రాష్ట్రంలోని అన్ని సెక్టార్లకు కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. అభివృద్ధే మా కులం.. సంక్షేమమే మా మతం.. జనహితమే మా అభిమతం.. అని టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఎనిమిదేండ్ల కింద తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పుడు కేసీఆర్ చెప్పింది ఒక్కటే. పేదవాడి ముఖంలో చిరునవ్వు చూస్తేనే మన జన్మ ధన్యమైతదని చెప్పారు. కులం, మతలం అని చూడలేదు. అభివృద్ధే కులం, సంక్షేమమే మతం, జనహితమే మన అభిమతం అని చెప్పి ముందుకు పోతున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడాలేని సంకక్షేమ పథకాలు మనదగ్గర అమలవుతున్నాయి. పేదరికమే ఇవాళ చూస్తుంటే ప్రపంచంలో ఉన్న నగరాలను దాటుకొని, మన హైదరాబాద్‌కు వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డు వచ్చింది. అది మన దమ్ము. మన కేసీఆర్ నాయకత్వ పటిమకు ఈ అవార్డు నిదర్శనమని కేటీఆర్ చెప్పారు. ఇవాళ కరెంట్ కోసం తిప్పలు లేదు. విద్యుత్ లేక ఆగమాగం అయిపోయిన పరిశ్రమలకు, వ్యవసాయానికి, గృహ వినియోగానికి ఇవాళ నాణ్యమైన 24 గంటల కరెంట్ ఇస్తున్నాం. కరెంట్, తాగునీటి సమస్య పరిష్కరించాం. దశాబ్దాల నుంచి ఉన్న ఫ్లోరోసిస్ వ్యాధిని రూపుమాపాం. వ్యవసాయం పండుగలా మారింది. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసుకున్నాం. కాళేశ్వరం కట్టాం. పాలమూరు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇవాళ మూడున్నర కోట్ల ధాన్యం ఉత్పత్తి చేస్తున్నాం. ఇది కదా తెలంగాణ దమ్ము అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మారిన జీవనశైలితోనే క్యాన్సర్

- యుక్తవయస్కుల్లోనూ రొమ్ము క్యాన్సర్
- అవగాహనా ర్యాలీలో మంత్రి హరీష్ రావు




**హైదరాబాద్,అక్టోబర్22:** మారిన జీవనశైలి, ఆహార అలవాట్ల వల్ల చిన్నతనంలోనే ప్రజలు రోగాల బారిన పడుతున్నారని మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రపంచాన్ని భయపెడుతున్న రొమ్ము క్యాన్సర్ విషయంలోనూ ఇదే జరుగుతుందన్నారు. ఒకప్పుడు పెద్ద వయస్సులో మాత్రమే కనిపించే ఈ మహమ్మారి నేడు 30-40 ఏండ్ల వయస్సు వారిలోనూ కనిపిస్తున్నది ఆందోళన వ్యక్తంచేశారు. వరల్డ్ బ్రెస్ట్ క్యాన్సర్ నెల సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లోని జలవిహార్ వద్ద నిర్వహించిన అవగాహన నడన, మారథాన్ మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంలో భాగంగా మారథాన్ నిర్వహించడం మంచి ఆలోచన అన్నారు. జిల్లాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. చాపకింద నీరులా విస్తరిస్తున్న రొమ్ము క్యాన్సర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించి, ప్రజలను కాపాడేందుకు ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ నెలను బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్‌నెస్ మంత్‌గా నిర్వహిస్తున్నారని చెప్పారు. మారథాన్‌లో పాల్గొన్న వారికి అభినందనలు తెలిపారు.

గత ఐదేండ్లలో చూస్తే దేశంలో బ్రెస్ట్ క్యాన్సర్ కేసులు ఎక్కువగా పెరుగుతున్నాయని చెప్పారు. గర్భాశయ క్యాన్సర్ కంటే ఈ కేసులే ఎక్కువగా ఉంటున్నాయని వెల్లడించారు. 40-50 ఏండ్ల మధ్య వయస్సు గల మహిళలు ఎక్కువగా రొమ్ము కేన్సర్ బారిన పడుతున్నారు. వ్యాధికి సంబంధించిన అవగాహన లేకపోవడంతో అడ్వాన్స్‌డ్ దశలో నిర్ధారణ జరుగుతుందని, దీంతో చికిత్స అందించడం కష్టంగా ఉంటున్నదని తెలిపారు. 70 శాతం కేసుల విషయంలో ఇలా జరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు. ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తిస్తే వంద శాతం ప్రాణాలు కాపాడవచ్చున్నారు. జంక్ ఫుడ్, ఎ-లాస్టిక్ వినియోగం, శారీరక శ్రమ లేకపోవడం వంటి అంశాలు వ్యాధికి కారణమవుతున్నాయని చెప్పారు. మహిళల్లో కాన్సర్ వ్యాప్తి ఎక్కువగా ఉన్నట్లు పలు అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. క్యాన్సర్ నియంత్రణ పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని మంత్రి చెప్పారు. మొబైల్ స్ర్కీనింగ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. లక్షణాలు ఉన్న వారిని గుర్తించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఒక్కో నెలలో సగటున ఆరు క్యాంపులు నిర్వహించి 800 మంది వరకు పరీక్షలు చేస్తున్నామన్నారు. నిర్ధారణ అయిన వారిని మెరుగైన చికిత్స కోసం ఎంఎన్‌జే దవాఖానకు పంపిస్తున్నామని వెల్లడించారు. చికిత్స విషయంలో ప్రభుత్వం పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నదని పేర్కొన్నారు. క్యాన్సర్ చికిత్స పై తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం రు. 750 కోట్లు వెచ్చించిందని వెల్లడించారు. అన్ని రకాల క్యాన్సర్లకు సమగ్రమైన చికిత్సలు అందిస్తున్నది చెప్పారు. ఎంఎన్‌జేలో కొత్తగా రూ.30 కోట్లతో ఎనిమిది మాడ్యులర్ థియేటర్లు ప్రాంభించామన్నారు. ఇందులో ఒకటి రోబోటిక్ థియేటర్ కావడం విశేషమ న్నారు. ఎంఎన్‌జే దవాఖానను రూ.120 కోట్లతో స్టేట్ క్యాన్సర్ సెంటర్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

## దేశంలో రానున్న కాలంలో పదిలక్షల ఉద్యోగాలు

(మొదటి పేజీ తరువాయి)

స్వయం సహాయక సంఘాలకు బ్యాంకులు రుణాలిస్తున్నాయని, వారు స్వయం ఉపాధి పొందేందుకు బ్యాంకు రుణాలు దోహదపడుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. కరోనా సమయంలో కూడా సూక్ష్మ, మధ్య తరహా సంస్థలను కేంద్రప్రభుత్వం ఆదుకుందన్నారు. మేకిన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా దేశంలో తయారీ పరిశ్రమలకు ఊతమిచ్చినట్లు తెలిపారు. యువతకు నైపుణ్య శిక్షణను ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ప్రధానమంత్రి చెప్పారు. దేశంలో స్టార్టప్‌ల సంఖ్య పెరిగిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. 2014 వరకు దేశంలో స్టార్టప్ లు కొన్ని మాత్రమే ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 80 వేలు దాటిందన్నారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ద్వారా గ్రామాల్లో ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. భారత్ ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఏడు నుంచి ఎనిమిదేళ్ల కాలంలో 10 నుంచి 5వ స్థానానికి చేరుకున్నామన్నారు. ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద దేశంలోని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధి మేళా కార్యక్రమంలో భాగంగా రాబోయే రోజుల్లో లక్షలాది మంది యువతకు కేంద్రప్రభుత్వం ఎప్పటికప్పుడు నియామక పత్రాలను అందజేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. దేశంలో పది లక్షల ఉద్యోగాలను రానున్న 18 నెలల్లో కల్పించడమే లక్ష్యంగా కేంద్రప్రభుత్వం రోజ్ గార్ మేళాకు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా మొదటగా అక్టోబర్ 22వ తేదీ శనివారం 75 వేల మందికి జాబ్ ఆఫర్ లెటర్స్ అందించారు. ముందు ప్రభుత్వ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయనున్నారు. గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. 38 డిపార్ట్‌మెంట్స్‌లో ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కేంద్రప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రక్షణ, రైల్వే, హోం, పోస్టల్ డిపార్ట్‌మెంట్, సీఐఎస్ఎఫ్, సీబీఐ, కస్టమ్స్, బ్యాంకింగ్ రంగాల్లో ఉద్యోగాలను భర్తీ చేస్తోంది. మొదటి దేశలో దేశ వ్యాప్తంగా 75 వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు పొందిన యువతకు కేంద్ర మంత్రులు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.

దేశవ్యాప్తంగా 50 కేంద్రాలలో అపాయింట్‌మెంట్ లెటర్ల అందజేత కార్యక్రమాన్ని నిర్వహించగా.. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్టణం, విజయవాడలో రోజ్‌గార్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయవాడలో 8 కేంద్ర శాఖల్లో 303 మందికి ఉద్యోగాలు కల్పించారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి మురుగన్ ఉద్యోగ నియమాక పత్రాలను అందజేశారు. 218 మందికి నేరుగా.. 85 మందికి వర్చువల్‌గా అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు.

## భారత్ జోడోకి సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

వేర్వేరు చోట్ల పార్టీ అగ్రనేతలు అశోక్ గెహ్లాట్, భగేలా, సూర్జేవాలా, దిగ్విజయ్‌సింగ్, జైరాం రమేష్ తదితరులు పాల్గొననున్నారు. కాగా, రాహుల్ పాదయాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్‌ను శుక్రవారం రాత్రి.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్ పరిశీలించారు. రాహుల్ పాదయాత్రపై గాంధీభవన్‌లో నిర్వహణ కమిటీల చైర్మన్లతో చర్చించిన వారు.. మక్తల్ నుంచి హైదరాబాద్ దాకా పాదయాత్రకు జన సమీకరణ, పబ్లిసిటీ, తదితర అంశాలను సమీక్షించారు. ఇకపోతే మునుగోడు ఉప ఎన్నికకు సరిగ్గా రెండు రోజుల ముందు.. హైదరాబాద్‌కు గాంధీ కుటుంబం తరలిరానుంది. భారత్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ వచ్చే నెల 1, 2 తేదీల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పాదయాత్ర చేయనుండగా, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ సైతం ఆయనతో కలిసి నడవనున్నారు. నవంబరు 1న శంషాబాద్‌లోని మాతా టెంపుల్ నుంచి ప్రారంభం కానున్న రాహుల్ పాదయాత్ర.. బహుదూర్‌పురా, చార్మినార్, గాంధీభవన్ మీదుగా నె÷-లకెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు కొనసాగనుంది. ఇందిర విగ్రహానికి నివాళులు అర్పించిన తర్వాత, అక్కడ జరిగే సభలో రాహుల్ మాట్లాడనున్నారు. ఆ రాత్రి బోయినపల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో బస చేయనున్న రాహుల్.. నవంబరు 2న బాలానగర్, హఫీజ్‌పేట, మదీనాగూడ, బీహెచ్ఈఎల్ మీదుగా ముత్తంగి చేరుకుని అక్కడ సభలో మాట్లాడతారు.



ఆ రోజు రుద్రారంలో బస చేస్తారు. అయితే, గ్రేటర్ హైదరాబాద్‌లో పాదయాత్ర జరుగుతున్న సమయంలోనే సోనియా, ప్రియాంక.. రాహుల్‌తో కలిసి నడిచే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. నవంబరు 1న చార్మినార్ వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ, నెక్లెస్ రోడ్డులో ఇందిర విగ్రహానికి నివాళుల ర్పించే ముఖ్యమైన కార్యక్రమాలు ఉన్నందున.. అదే రోజున సోనియా, ప్రియాంక పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. భారత్ జోడో యాత్రలో ఇప్పటిదాకా రాహుల్ గాంధీని ఫోకస్ చేస్తూ కార్యక్రమాలు చేపట్టారు. అయితే, తెలంగాణలో మాత్రం ఇంధిరాగాంధీకి ప్రాధాన్యం ఇస్తూ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశాలు అందాయి. తెలంగాణ ప్రజల్లో ఇందిరాగాంధీ పట్ల ఆదరణ ఉండడం, మెదక్ నుంచి ఆమె ప్రాతినిథ్యం వహించడం తదితర కారణాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.భారత్ జోడో యాత్ర హైదరాబాద్ చేరుకోనున్న నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా ఏడు ప్రచార రథాలను తయారు చేయించారు.

# 5సం. లోపు పిల్లలకు వ్యాక్సినేషన్

**సైదాపూర్ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని గుండ్ల పల్లె గ్రామపంచాయతీ కార్యాలయంలో 5సం. లోపు పిల్లలందరికీ వ్యాక్సినేషన్



వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండ్ల పల్లె గ్రామ సర్పంచ్ వీరమల్ల రవీందర్ రెడ్డి, ఆరోగ్యశాఖ అధికారి సూపర్వైజర్ సమ్మయ్య, ఏఎన్ఎం సులోచన, ఆశ వర్కర్ లంక దాసరి తిరుమల, రజిత, గుండ్ల పల్లె అంగన్వాడి కార్యకర్త లంక దాసరి స్వరూప, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్కే స్కూల్లో స్కూల్ లెడ్ కాన్ఫరెన్స్

**ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై ప్రవీణ్ కుమార్**

**భీమదేవరపల్లి అక్టోబర్ 21 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూరు ఎస్ఆర్కే ఇంగ్లీష్ మీడియం స్కూల్లో "లీడ్" ఆధ్వర్యంలో స్కూల్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ హాజరైనారు. ఈ



సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. విద్యార్థులు చిన్నతనంలోనే ప్రాజెక్టు వర్క్, మెటీరియల్స్ తో స్కూల్ లెడ్ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉత్తమమైన విద్యను అందించాలని అన్నారు. స్కిల్ బేస్డ్, నాలెడ్జ్ బేస్డ్, రెస్పెక్ట్ బేస్డ్ విద్య విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తుందని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ%ొా%. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు లీడ్ కరికులం ద్వారా విద్యార్థులకు నర్సరీ నుండే ఆధునిక టెక్నాలజీ ద్వారా జాతీయ స్థాయి విద్యను అందిస్తున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని వారి పిల్లలను ఉన్నత స్థితిలో చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీడ్ ట్రైనర్ ఐశ్వర్య, కోఆర్డినేటర్ శ్వేత, మరియు అధ్యాపక బృందం కవిత, మానస, సిక స్రవంతి, మాడుగుల స్రవంతి, స్వాతి, దీప్తి, శ్రావణి, రవళి పాల్గొన్నారు.

## శంకరి అశోక్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన దాతలు

**చిగురుమామిడి అక్టోబర్ 22 (ప్రజామంటలు):** ఓగులాపూర్ గ్రామానికి చెందిన శంకరి అశోక్ కుటుంబానికి గ్రామానికి చెందిన బూడిద సదాశివ ఆధ్వర్యంలో 8,833 రూపాయలు మరియు ఇందుర్తి శ్రీరామాంజనేయ కళాబృందంవారు అందె స్వామి మాజీ జడ్పీటీసీ ఆధ్వర్యంలో 5,000 రూపాయలు అశోక్ భార్య, పిల్లలకు



ఇవ్వడం జరిగింది. అశోక్ కుటుంబాన్ని అందె స్వామి,అంతకపేట మాజీ సర్పంచ్ కొయ్యడ సృజన్ కుమార్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సదాశివ పరామర్శించి అశోక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా స్వామి, సదాశివ మాట్లాడుతూ.... అత్యంత చిన్న వయస్సులో అశోక్ డెంగ్యూ తో మృతి చెందడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి అన్ని వర్గాల ప్రజలు, కళాకారులు అండగా ఉంటామని అశోక్ పిల్లల భవిష్యత్ కోసం ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామాంజనేయ కళాబృందం కళాకారులు అందె బాబు,కొంకటి రాజయ్య, అందె బాబు గ్రామస్తులు రిటైర్డ్ ఆర్డీవో తాటిపెల్లి ఈశ్వరయ్య ఉల్లి విగ్నేష్, గట్టు మునిందర్, జెల్ల శివాజీ, చిగుర్ల కొమురయ్య, శ్రీనివాస్, హరీష్, సమ్మెట సంజీవ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఐఆర్‌లో నిందితుల పేర్లు తొలగించవద్దు

- ఫిర్యాదులపై కూడా చర్యలు తీసుకోండి
- బుగ్గారం ఎస్సై కి "మానవ హక్కుల కమీషన్" ఆదేశాలు

**బుగ్గారం అక్టోబర్ 21 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం పోలీస్ స్టేషన్ గేటు ముందు 2022 మే 1న జర్నలిస్ట్ పై జరిగిన దాడి కేసులో నిందితుల పేర్లు తొలగించకూడదని, అలాగే చుక్క గంగారెడ్డి చేసిన మరో రెండు పిర్యాదులపై కూడా తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని బుగ్గారం ఎస్సై కి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ ఆదేశాలు జారీచేసింది. హెచ్ ఆర్ సి చైర్ పర్సన్ జస్టిస్ గుండా చంద్రయ్య జారీ చేసిన ఆర్డర్ ప్రతులు ఫిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డి కి శనివారం అందాయి. 2022 మే 1న సాక్షాత్తు బుగ్గారం పోలీస్ స్టేషన్ గేటుముందే సీనియర్ జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి పై హత్యాయత్నం దాడి జరిగింది. అప్పటి ఎస్సై సందీప్ బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అదే కేసులో ప్రస్తుత ఎస్సై తీగల అశోక్ నిందితులైన ప్రజాప్రతినిధుల పేర్లు, నాయకుల పేర్లు తొలగించి కోర్టును తప్పుద్రోవ పట్టించి, కేసును నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని సీనియర్ జర్నలిస్ట్ అయిన తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి సెప్టెంబర్ 21న తెలంగాణ రాష్ట్ర మానవహక్కుల కమీషన్ కు పిర్యాదు చేశారు. అలాగే 2022 జూన్ 28న డివిజనల్ పంచాయతీ అధికారిణి కనకదుర్గ బుగ్గారం గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం విషయంలో చేపట్టిన విచారణ సమయంలో బుగ్గారం సర్పంచ్ అనుచరులు, పాలకవర్గం సభ్యులు హంగామా సృష్టించి దాడులు చేసే ప్రయత్నం చేశారని ఎస్సైకి మరో రెండు వేర్వేరు పిర్యాదులు చేశారు. ఈ పిర్యాదు లపై కూడా ఎస్సై తీగల అశోక్ కేసు నమోదు చేయలేదు. జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేసినా.... చర్యలు శూన్యం కావడంతో చుక్క గంగారెడ్డి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ ను ఆశ్రయించారు. తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ యొక్క చైర్ పర్సన్ అయిన జస్టిస్




గుండా చంద్రయ్య ఈ మేరకు బాధితుడు చుక్క గంగారెడ్డి పిర్యాదును పరిశీలించి పూర్వపరాలు తెలుసుకొని ఎస్సై కి తగు ఆదేశాలతో ఆర్డర్ జారీచేశారు. అట్టి ఆర్డర్ ప్రతులు పిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డి కి శనివారం అందాయి. 2022 మే 1న బాధితుడి పై జరిగిన హత్యాయత్నం దాడి కేసులో నిందితుల పేర్లు తొలగించకూడదని, బాధితుడు చేసిన మరో రెండు పిర్యాదు లపై కూడా తక్షణమే తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని బుగ్గారం ఎస్సైని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ జస్టిస్ గుండా చంద్రయ్య ఆదేశించారు.

## తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ ధన్వంతరి జయంతి వేడుకలు

**కరీంనగర్ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** భగవాన్ శ్రీ ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా విద్యార్థి హాస్టల్ వసతి గృహంలో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్, జిల్లా అధ్యక్షుడు జంపాల నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవుదుర్తి విజేయ్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శి నడిగొట్టు కుమార్, కొత్వల అశోక్, గర్శకుర్తి రాజశేఖర్, శ్రీరాముల రమేష్ లు తదితరులు భగవాన్ శ్రీ ధన్వంతరి ఫోటోకు పూలలు మాల వేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమాజంలో నాయీబ్రాహ్మణులు మొదటి వైద్యులని, నేటికీ అనేక గ్రామాలలో ఆయుర్వేద వైద్యంతో ఎంతో మందికి మంచి ఆరోగ్యాన్ని ఇస్తున్నారని అదేవిధంగా నాయీబ్రాహ్మణ మహిళలు ఎలాంటి శస్త్రచికిత్స లేకుండా ఎంతో మందికి పురుడు పోసిన విషయం మార్చిపోవద్దని వారు అన్నారు. అదేవిధంగా కులవృత్తి ద్వారా నేటికీ ఈ సమాజానికి నిస్వార్థంగా సేవకులు చేస్తుంది నాయీబ్రాహ్మణులే. ఈ సమాజానికి నాయీబ్రాహ్మణులు ఐదు వృత్తులలో స్థిరపడ్డారు. అందులో మొదటిది వైద్యం, రెండవది నాదస్వరం, మూడవది క్షౌరవృత్తి, నాలుగవది మంత్రసాని వృత్తి. ఇక ఐదవది దేవాలయాలలో నిత్యం భగవంతుని సేవలు. ఇలా



ఐదు రకాలుగా ఇటు మానవుడికి అటు భగవంతుని సేవా చేసే కులం కేవలం నాయీ బ్రాహ్మణులు మాత్రమే నని వారు అన్నారు.

# కుల గణనతోనే సామాజిక న్యాయం

- జనాభా గణన సెన్సెస్ లో బీసీల అంశాన్ని చేర్చాలని డిమాండ్
- ప్రధానమంత్రికి కోటి ఉత్తరాల కార్యక్రమం

**జనగామ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** జనాభా గణన సెన్సెస్ లో బీసీల అంశాన్ని చేర్చాలని, దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమ కార్యక్రమంలో భాగంగా జనగామలో తీస్తారని,అడవిలో జరిగే పులులని అడుగులను బట్టి లెక్కలు ఇస్తారని, రోడ్డున పెరిగే చెట్లను లెక్కిస్తారని, రోడ్డుపై తిరుగుతున్న పశువులకు కూడా వాటి సంఖ్యా నెంబర్లను ఇస్తారని, మరి బీసీలు అంటే రాజకీయ పార్టీలకు అంత భయమా!, చులకనా!, నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు. సెన్సెస్ లో బీసీల కుల గణన అంశంపై సంఘటితంగా పోరాడుదాం, హక్కులను



బీసీ హక్కుల సాధన సమితి అధ్యక్షులు మంగళంపల్లి జనార్ధన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రజలు, స్థానికులచే ప్రధానమంత్రి కి ఉత్తరాలు రాయించి పోస్ట్ డబ్బాలో వేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ.... బీసీల లెక్క తేలితేనే రాజ్యాంగ పరంగా మాకు రావాల్సిన హక్కు సంక్రమించబడుతుందని, అందుకే ఒక సామాజిక బాధ్యతగా, ఉద్యమ రూపంలో ప్రధానమంత్రి దివ్య సన్నిధికి మన సవినయ విన్నపం, దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమమని, రాజ్యాంగం ప్రకారంమేము ఎంతో మాకు అంత అనే నినాదాన్ని బలంగా వినిపిస్తూ ఆకాంక్షను తెలియజేస్తున్నామని, సమాజంలో అన్ని వర్గాలు లెక్కలు సాధించుకుందాం, రండి కదలిరండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్రం నాగరాజు, ఎనగందుల నరసయ్య, బొడ్డు కిష్టయ్య, దేవసాని బాలయ్య, మంగలి కృష్ణ, ఆమంచ అశోక్, పరికిపండ్ల వినయ్, శివాజీ, నాగమల్ల జయరాజ్, బాలు, కృష్ణ, నర్సింహారావు, విద్యాసాగర్, సుధాకర్, రాజేంద్రప్రసాద్, ప్రభాకర్, జోసెఫ్, వీరేశం, రమణయ్య, సాగర్ లు పాల్గొనగా, అనంతరం పాల్గొన్న వారిచే ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, బీసీల కులగణన అంశాన్ని సెన్సెస్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ రాసిన ఉత్తరాలు రాసి పోస్ట్ చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్, ఎంపిటిసి

**తిమ్మాపూర్ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఇందిరానగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన వేనెంక ఎల్లయ్య (22000) కేమ్మసారం కవిత ( 24000) బండమీది సుగుణ(17500) 63,500 మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ ఆదేశానుసారం లబ్దిదారుల ఇండ్లవద్దకు వెళ్లి యంపిటిసి కొత్త తిరుపతిరెడ్డి సర్పంచ్ కాటిక వినోద తో కలిసి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెంగని రమేష్, మాజీ సర్పంచ్ గట్టు శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కవ్వంపెల్లి అంజయ్య, అలువాల శంకరయ్య, దామ శ్రీనివాస్, సంక విజేందర్, బోయిని తిరుపతి, గంగిపల్లి శంకర్, రొడ్డ రమేష్, వార్డు



సభ్యులు బండమీది శ్రీనివాస్, దొంత శంకర్, సీనియర్ ప్రజాప్రతినిధులు, తెరాస శ్రేణులు పాల్గొన్నారు.

## వంగర పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌజ్

**పాల్గొన్న వంగర గురుకుల పాఠశాల విద్యార్థులు**

**భీమదేవరపల్లి అక్టోబర్ 21 (ప్రజామంటలు):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వంగర పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌజ్



కార్యక్రమాన్ని ఎస్సై మౌనికారెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగర డా. పీవీ రంగారావు గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై పోలీస్ స్టేషన్ పని తీరును, పోలీస్ అధికారుల విధులు, డయల్ 100,1930 ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.

## మునుగోడు నియోజకవర్గంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ప్రచారం

**జనగామ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** మునుగోడు నియోజకవర్గం నెవిళ్ళగూడెం గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్



రెడ్డి గెలుపు కొరకు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తో కలిసి, తెలంగాణ రాష్ట్ర పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నెవిళ్ళగూడెం గ్రామ ఇంచార్జ్, జనగామ టీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింహులు, టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు నీల అశోక్ యాదవ్, టీఆర్ఎస్ నాయకులు మిద్దెపాక లెనిన్, తుంగ సతీష్, పాల్గొన్నారు.



**హిందూ దేవాలయ పరిరక్షణ సమితి జనగామ అధ్యక్షుడు, జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు మార్త వీరేందర్ జన్మదిన సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామలో చిన్నపిల్లలకు అల్పాహారం. పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్, ముఖ్య సలహాదారులు వంగ భీమ్ రాజ్, ఫౌండేషన్ టీమ్ సభ్యులు కొయ్యడ రవి, లఖన్ సింగ్.**










# ప్రజలంటే లెక్కలేని తనం తగునా!

ప్రజలకు ఏం చేస్తే వారు బాధల నుంచి విముక్తం అవుతారన్న ధ్యాస మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వానికి లేకుండా పోయింది. ఆకలి సూచీలో అట్టడుగున్న ఉన్నాం. అయినా ఆహారధాన్యాలకు మనదేశంలో కొదవ లేదు. కానీ కొనుక్కుని తినగలిగే అవకాశం ఇంకా పేదలకు అందదం లేదు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచి..ఉపాధి కల్పన పెంచి..నిరుద్యోగాన్ని పారద్రోలాలన్న గట్టి సంకల్పం మోడీ ద్వయానికి లేదు. ఎంతసేపు ఆదానీ, అంబానీలకు ఎలా సేవచేద్దామన్న ధ్యాస తప్ప మరోటి కానరావడం లేదు. అలాగే దేశంలో పెరుగుతున్న జనాభకు అనుగుణంగా మౌళిక సదుపాయాలు కల్పించి, ఉద్యోగ అవకాశాలు పెంచి, ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాల్సిన సందర్భం ఇది. కానీ ఉన్న సంస్థలను అప్పనంగా అమ్ముతూ పోతున్నారు. దేశం ఏమయితే మాకేంటన్న ధోరణిలో బిజెపి పాలన సాగుతోంది. కానీ మోడీ పాలనలో దేశం అద్భుతంగా ఉందని అంటూ డబ్బా కొట్టుకుంటున్నారు. సోషల్ మీడియాలో టన్నుల కొద్దీ ప్రచారాలు సాగిస్తున్నారు. రూపాయి పతనం అవుతున్నా..అమెరికా డాలర్ బలపడిందని ఆర్థికమంత్రి సోది చెబుతోంది. బ్రిటన్‌లో దిగజారిన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దలేక ఆ దేశ ప్రధాని లిజ్ 45 రోజులే రాజీనామా చేసినా మనం జాగ్రత్త పడడం లేదు. మనదేశంలో వనరులున్నా ఉపయోగించుకుని ప్రజలకు ఆకలిబాధలు లేకుండా చేద్దామన్న సంకల్పం కానరావడం లేదు. జిఎస్టీతో వాతలు పెడుతూ ప్రజలు ఆహాకారాలు చేసేలా వ్యవహరిస్తున్నారు. జిఎస్టీ వల్ల ఆదాయం పెరిగిందని చంకలు గుద్దుకుంటున్న మోడీ ద్వయం ప్రజల ఎంతగా ఆర్తానాదాలు చేస్తున్నారో గమనించడం లేదు. ఇవన్నీ మోడీ పాలనకు చరమగీతం పాడుతాయనడంలో సందేహం లేదు. ఎందుకంటే అధికార దాహంతో ప్రజలిచ్చిన తీర్పును తుంగలో తొక్కి కుతంత్రాలతో ఆయా రాష్ట్రాల్లో పాగా వేయాలని చూస్తున్నారు. పార్టీలను ఏమార్చి తమ ఖాతాలో వేసుకుంటూ పోతున్నారు. ఇప్పటికే అరుణాచల్‌ప్రదేశ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, గోవా, మణిపూర్, సిక్కిం, పుదుచ్చేరి, మహారాష్ట్ర ఇలా మొత్తం ఎనిమిది రాష్ట్రాల్లో బిజెపి అక్రమంగా అధికారం చేజిక్కించు కొని పాలన సాగిస్తోంది. సంకీర్ణ ప్రభుత్వాలను కూల్చి అధికారం చేపట్టడమే కాకుండ సంపూర్ణ మెజారిటీ గల ఢిల్లీ లాంటి రాష్ట్రాల్లో ఇటీవల కవ్వింపు చర్యలకు పాల్పడి బోర్లాబొక్కల పడింది. ఆపరేషన్ కమల్ అంటూ చేస్తున్న విన్యాసం వికృతంగా ఉంది. ప్రజల మనసులను గెలవలేని వారు ఇలాంటి వికృత పనులనే అనుసరిస్తారు. బిజెపికి ఎనిమిది రాష్ట్రాల్లో స్పష్టమైన మెజార్టీ ఉండగా, ఎనిమిది రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చి అధికారంలోకి రాగా, పది రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలతో కలిసి ప్రభుత్వాలను పంచుకున్న బిజెపికి రెండు రాష్ట్రాల్లో కనీసం ఒక్కటంటే ఒక్క సీటు కూడా లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఊదరగొడు తున్న బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఉన్న పాలనకన్నా..తెలంగాన లాంటి రాష్ట్రంలో అభివృద్ధిని కాపీ



కొట్టిన విషయాన్ని కాదనలేం.కేంద్రంలో బిజెపితో పోలిస్తే తెలంగాణలో అభివృద్ధి ఎంతో ముందంజలో ఉంది. అన్ని రంగాల్లో తెలంగాణ ఆదర్శంగా ఉంది. అయినా ఇక్కడా వేలుపెట్టి అస్థిరపరిచే కుట్రలకు తెరతీస్తోంది. అంతేకాకుండా పలు రాష్ట్రప్రభుత్వాలను కూలదోస్తామని బిజెపి బహిరంగంగానే ప్రకటించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేస్తోంది. మునుగోడు ఉప ఎన్నికనే తీసుకుంటే బిజెపి ఆడుతున్న దొంగాటగా చూడాలి. రాజగోపాల్ రెడ్డిని పావుగా వాడుకుని ఇక్కడ ఉప ఎన్నికను తీసుకుని రావడం అన్నది తొడగొట్టే రాజకీయం తప్ప అభివృద్ధి రాజకీయం కాదు. మునుగోడులో గెలిచి బిజెపి సాధించేదేమీ లేదు. రాజగోపాల్ గెలవడం వల్ల మునుగోడుకు ఒరిగేదేమీ లేదు. తెలంగాణలో బిజెపికి అధికారం ఇచ్చినా ప్రజలకు ఒనగూరే ప్రయోజనమూ లేదు. ఓటు వేసి గెలిపించిన ప్రజలంటే లెక్కలేదు. ప్రజాస్వామ్యం అంటే అంతకన్నా లెక్కలేదు.. ఎంఎల్ఎలను కొనటం, ప్రభుత్వాలను పడగొట్టడం. కాదు కుదరదంటే సిబిఐ, ఇడి, ఐటి దాడులు చేయించడం బిజెపికి పరిపాటిగా మారిపోయింది. అవినీతి, అక్రమాల భరతం పట్టాల్సిన కేంద్ర దర్యాప్తు సంస్థలైన సిబిఐ, ఐటి, ఇడి ఇతర పలు దర్యాప్తు సంస్థలను బిజెపి అధికారంలో లేని రాష్ట్ర ప్రభుత్వాలపై ఉసిగొల్పుతూ అధికారం చేపట్టాలనే అంతిమ లక్ష్యంలో దర్యాప్తు సంస్థలు పావులుగా వాడు కోవడం దారుణం. ఈ క్రమంలోనే మునుగోడు ఉప ఎన్నికకు తెరతీసారు. ఇక్కడా ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో దందాలు మొదలు పెట్టారు. మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్‌లో ఉన్న అసంతృప్తిని ఆసరాగా చేసుకుని అతడిని పార్టీలో చేర్చుకున్నారు. ఇక కెసిఆర్ పనయిపోయిందని చంకలు గుద్దుకున్నారు. మునుగోడులో గెలిచేసామన్న ఆనందంలో పడిపోయారు. నిజానికి మునుగోడులో గెలచి బిజెపి చేసేదేమీ లేదు. రాజగో పాల్ గెలిచినా ప్రయోజనం ఉండబోదు. ఇక్కడ ప్రజా సమస్యలపై పనిచేసే వారు కావాలి. అందుకు కెసిఆర్ కూడా దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు. ఢిల్లీ నుంచి తిరిగి రాగానే సిఎం కెసిఆర్ వ్యూహాలు పన్ని
కమలనాథులకు దిమ్మతిరిగేలా చేశారు. మునుగోడుపై దృష్టి కేంద్రీకరించిన గులాబీ అధినేత గట్టి షాక్ ఇచ్చారు. మునుగోడు ఉప పోలింగ్ సమయం సమీపిస్తున్న సమయంలో టిఆర్ఎస్‌ను ఆత్మరక్షణలో పడేయాలన్న బిజెపి వ్యూహాలకు గట్టి సమాధానం ఇచ్చారు. దీంతో ఇప్పుడు స్వామిగౌడ్, దాసోజు శ్రవణ్‌లు తిరిగి టిఆర్ఎస్ గూటికి చేరడంతో గట్టి ఎదురుదెబ్బగానే భావించాలి. బిజెపి ఇప్పటికైనా మాటలు కట్టపెట్టి చేతల్లో ప్రజలకు సేవచేసి చూపాలి. చేరికలతో ప్రజలను ఆకట్టుకోలేరని గుర్తించాలి. కేంద్రంగా ఏం చేయాలో బిజెపి తెలుసుకోవాలి. ఆకరర్శక్ పథకాలతో సాధించేదేమీ లేదు. దేశాన్ని ఆర్థికంగా నిలబెట్టడం, ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడం, దేశాన్ని పటిష్టమైన ఆర్థిక వ్యవస్థగా తయారు చేయడం ముఖ్యం.





## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## బామ్మగారి తోట

ఆ బంగళాలో బామ్మ గారు ఒక్కతే ఉంది. బంగళాకు అనుకొని పెద్ద తోట ఉంది ఆ తోటలో రక రకాల పండ్ల చెట్లు పూల మొక్కలు ఉన్నాయి. తమ పిల్లలు విదేశాల్లో ఉండటం వల్ల తోటను పరిరక్షించే బాధ్యత బామ్మ తీసుకొంది. కూలీల సహాయంతో తోటను చక్కగా పెంచసాగింది. సాయంత్రం వేళ బామ్మ గారి తోటలో పిల్లలను ఆడు కొనడానికి ప్రతిరోజూ అనుమతించేది. సాయంత్రం ఆడుకొనడానికి



వచ్చిన పిల్లలకు పండ్లు, పువ్వులు కోసి ఇస్తుంది. అందుకే ఆ పిల్లలందరికీ బామ్మ గారంటే చాలా ఇష్టం. ఆ రోజు దారికి అడ్డంగా ముళ్ళ కంచె వేయిస్తుండటం చూసి పిల్లలందరూ ఆశ్చర్యపడ్డారు. బామ్మ నుండి ఇటువంటి మార్పు ఎవరూ ఊహించలేదు.

"బామ్మా మేము తోటలోనికి వెళ్లకూడదనేగా ఈ ముళ్ళ కంచె వేశారు." అన్నాడు ప్రణవ్

"అవును ప్రణవ్ "అంది బామ్మ.

"బామ్మగారూ, మేమింతవరకూ ఒక్క రోజు కూడా మీ తోటలోని పండ్లు కోయలేదు, ఈ పట్టణంలో వేరే ఎక్కడా ఇలాంటి తోట లేక పోవడం వల్ల మేము ఆడుకోడానికి వస్తున్నాము. మా వల్ల మీకేమైనా ఇబ్బంది కలిగిందా "అడిగాడు విహాన్

"మీ వల్ల నాకెటువంటి ఇబ్బంది లేదు. విదేశాలలో ఉన్న నా మనవళ్లను, మానవరాళ్లను మీలో చూసుకొంటూ ఆనందిస్తున్నాను. మూడు రోజుల తరువాత ఎప్పటిలా రండి." అంది. బామ్మ మాటలకు పిల్లలందరూ చిన్నబోయారు.

"బామ్మా ఈ దీపావళి పండుగను టపాకాయలు కాల్చుకొంటూ, తోటలో బాగా ఆడుకొంటూ గడపాలనుకొన్నాము" బాధగా అన్నాడు వెంకీ.

"మీలో అందరూ ఇండ్లలో టపాకాయలు కాలుస్తారా " అడిగింది బామ్మ

"మా ఇంట్లో చిన్న పాప ఉండటం వల్ల అవకాశం లేదు " అన్నాడు విహాన్

"అలా కాలిస్తే ఏమవుతుంది" ఏమీ తెలియనట్లు ప్రశ్నించింది బామ్మ.

ఇంట్లో, ప్రక్క వీధిలో "పాప ఉలిక్కి పడి ఏడుస్తుంది., భయపడుతుంది.. ఆ పోగ వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుంది."

"అంటే మీకేమీ కదా ...."

"ఆ పొగ అందరికీ హానికారమే ....కానీ చిన్న పిల్లలకు ఎక్కువ హానికరం "అన్నాడు కృతిన్

"దీపావళి సెలవులన్నీ మీ తోటలో సరదాగా గడపాలనుకొన్నాము." అడిగాడు అద్విక్ .

" ఈ తోట లోని పండ్ల చెట్లన్నా ...పూల మొక్కాలన్నా...ఇక్కడకు ఆడుకొనడానికి వచ్చే మీరన్నా...నాకు చాల ఇష్టం అంతే కాదు ఇక్కడకు చుట్టూ ప్రక్కలా తోట లేక పోవడంవల్ల చెట్ల పై కూర్చొని కిల కీలల శబ్దాన్ని చేసే పక్షులన్నా నాకు మరింత ఇష్టం .చిన్న పిల్లలే కాదు టపాకాయల శబ్దానికి పక్షులు భయపడుతుంది ...పొగకు తట్టుకోలేక పోతుంది " అంది బామ్మ

"బామ్మ గారూ మేము తోటలో టపాకాయలు కాల్చడం వల్ల చెట్టుమీద పక్షులకు ఇబ్బంది కలుగుతుందని రావద్దన్నారా...."అడిగింది సాగరిక

"అవునమ్మా, పెద్దలలో పర్యావరణం పైన అవగాహన లేనప్పుడు పిల్లలో ఎలా వస్తుంది....మీతో టపాకాయలు కాల్చద్దు అని చెపితే మీరు బాధపడతారు.అందుకే... పక్షుల క్షేమం కోరి ఈ మూడు రోజులు రావద్దన్నాను."

" క్షమించండి బామ్మా మేము అంత దూరం ఆలోచించలేదు. ఇండ్లలో టపాకాయలు కావడం వలన ఇంటిలోనివారికి హానికరమైతే, చెట్లకింద కాలవడం పక్షులకు హానికరమని తెలుసుకున్నాము. మీరు అనుమతిస్తే ఎప్పటిలా మీ తోటలో ఆడుకొంటాము. ఒక్క చిన్న నిప్పురవ్వకూడా మీతోటలోకి రాదు " అన్నాడు అద్విక్ .

దీపావళి రోజు కూడా బామ్మ గారితోట పక్షుల కిల కీలలతో పాటు పిల్లల ఆటపాటలతో కళ కళ లాడింది.

- ఓట్ర ప్రకాష్ రావు, తిరుత్తణి,
09787446026

# కుమ్రం భీమ్ పోరాట స్ఫూర్తి మరువలేం

కొమురం భీం పోరాట ఫలితంగానే భారత రాజ్యాంగంలో ఆదివాసులకు అవసరమైన హక్కులను5వ, 6వ షెడ్యూల్లో చేర్చడమే గాక వారికి ప్రత్యేకమైన రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఆదివాసీల ఆశాజ్యోతి కొమురం భీం పోరాట స్ఫూర్తి సాయపడిందని చెప్పవచ్చు. స్వయంపాలన ఉద్యమానికి పితామహుడిగా నిలిచిన కుమ్రంభీం చరిత్ర భావితరాలకు ఆదర్శనీయం. కొమురం భీం పూర్వ ఆదిలాబాద్ జిల్లా కెరిమెరి మండలం సంకేపల్లిలో 1901, అక్టోబర్ 22న జన్మించాడు. చిన్నతనంలోనే అటవీ సిబ్బంది చేసిన దాడిలో తండ్రిని కోల్పోయాడు. తర్వాత భీం కుటుంబం సుర్దాపూర్ గ్రామానికి మారింది. తనకు వార సత్వంగా వచ్చిన పోడు భూమిని సాగుచేసుకుంటున్న తరుణంలో నిజాం అనుయాయుడు 'సిద్దిక్' అనే జాగీర్దార్ ఆ భూమిని దురాక్రమణ చేయడంతో భీంకు ఆగ్రహం కట్టలు తెంచుకుంది. రజాకార్లు గోండులతో వెట్టిచాకిరి చేయించే వారు. స్త్రీలపై అత్యాచారాలు, వస్తు దోపిడీ వంటి అరాచకాలకు పాల్పడే వారు. వస్తు మార్పిడి తప్ప డబ్బు కండ్లజూడని అమాయక ఆదివాసులు అడవుల్లో పశు వులను మేపినా, పొయ్యి కట్టెలు తెచ్చుకున్నా, బంబరు, ధూపపెట్టి అనే పేరుతో బలవంతంగా శిస్తులు వసూలు చేసేవారు. రజాకార్ల దోపిడీ, దుశ్చర్యలను గోండులు ఖండించినందుకు జంగ్లాతోళ్లు స్థానిక జమీందార్లతో కలిసి జోడేఘాట్ పరిసరాల్లోని ఇండ్లను, పంటలను ధ్వంసం చేశారు. అణచివేతను తట్టుకోలేకనే కుమ్రంభీం జోడేఘాట్ గుట్టల నుంచి నిజాం పాలకులపై 'తుడుం' మోగించాడు. నిజాం అల్లరి మూకల ఆగ్రహం వల్లే ' సిద్దిఖ్' ను హతమార్చిన భీం అసోం రాష్ట్రంలో తలదాచుకున్నాడు. ఇక్కడి ఉద్యమానికి కాస్త విరామం ఏర్పడినా, అసోంలో కార్మిక ఉద్యమాలకు సారథ్యం వహించాడు. తన సహచరుడు కుమ్రం సూరు ద్వారా చదువు నేర్చుకుంటూ రాజకీయం పట్ల అవగాహన పెంచుకున్నాడు. ఇంకా వెడ్మరాము, లచ్చువటేల్ లు భీం ఉద్యమానికి సహకరించిన ప్రధాన అనుచరులు. సూరు సాయంతోనే భీం ఆదివాసి హక్కుల పోరాటానికి తగిన ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడు. ఆసిఫాబాద్ పరిధిలోని జోడేఘాట్, బాబేజరి, పట్నాపూర్, టోకెన్నావాడు, శివగూడ, చల్బరిడి, భీమన్ గొంది, కల్లేగావ్, అంకుశాపూర్, నర్సాపూర్, కేశగూడ, లైన్ పటల్ అనే12 గ్రామాలకు చెందిన యువకుల సైన్యంతో కుమ్రంభీం వాటిని స్వతంత్ర గోండు రాజ్యం ప్రకటించుకున్నాడు. కులపెద్దల సలహా మేరకు తమ డిమాండ్లను అర్జీ రాసుకుని నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ బహదూర్ కు విన్నవించడానికి హైదరాబాద్ వెళితే అధికారులు భీంకు అనుమతి ఇవ్వకపోవడమేగా అవమానించారు. దీంతో ఉద్యమ కేంద్రంగా ఎంచుకున్న జోడేఘాట్ గుట్టల నుంచి భీం పోరాటానికి సిద్ధపడ్డాడు. రాజీ పడని కుమ్రంభీం పోరాట పటిమకు చలించిన నిజాం సర్కార్ ఓ మెట్టు దిగివచ్చి మన్యం గిరిజనుల ప్రధాన సమస్య అయిన వారి భూములకు పట్టాలిస్తామని వర్తమానం పంపింది. పట్టాలే కాదు అడవిపై సర్వహక్కులు, గూడేలకు స్వయంపాలన కావాలని కొమురం భీం మరోసారి డిమాండ్ చేశాడు. రజాకార్ల అరాచకాలను కళ్లారా చూసిన భీం భార్య సోంబాయి ఓ సందర్భంలో ఎక్కడికైనా పారిపోయి తలదాచుకుందామని ప్రాధేయపడినా కొమురం భీం ఉద్యమ పంథాను వీడలేదు. 'ఉద్యమంలో గెలిస్తే బతుకుతాం. వచ్చే తరాలు బతుకుతాయి. ఉద్యమం నశిస్తే పోరాట స్ఫూర్తయినా మిగులుతుంది. వెన్ను చూపడం తగదు. వెనుతిరుగేది లేదు' అని నినదించిన భీం సందేశం భావితరాలకు స్ఫూర్తిదాయకం.



# నరక బాధ నివారిణి...నరక చతుర్దశి

ఏ చతుర్దశి నాటి అభ్యంగన స్నానం వల్ల, దీపదానం వల్ల, యమ తర్పణం వల్ల మానవులు నరకబాధ లేకుండా చేసుకుంటారో దానిని "నరక చతుర్దశి" అంటారు. నరక చతుర్దశి ప్రేత చతుర్థశి అని పర్యాయనామం కలిగి, ఈనాడు నరక ముక్తి కోసం యమ ధర్మ రాజును ఉద్దేశించి దీప దానం చేయాలని వ్రత చూడామణి చెపు తున్నది. గుజరాతీయులు నరక చతుర్దశిని "కాల చౌదశ్" అంటారు



సంస్కృతంలో "కాళ చతుర్దశి", నరకలోక వాసులకు పుణ్య లోక ప్రాప్తి కలిగించ చేసే ఉత్సవమని, అందుకు ఉద్దేశికమైన కార్యకలాప దిన మని, తమకు నరక లోక భయం లేకుండా చేసుకునే కార్యకలాప దినమని, నరక లోక భయం లేకుండా చేసుకునే చతుర్థశి యని ప్రాచీన గ్రంథాలు వివరి స్తున్నాయి. "చతుర్దశ్యాంతుయే దీపాన్నరకాయ దదంతి చ, తేషాం పితృగణా సర్వే నరకాత్ స్వర్గ మాప్నురయః. " చతుర్దశి నాడు ఎవరు నరకలోక వాసులకై దీపాలు వెలిగిస్తారో వారి పితృ దేవతలు నరకం నుండి స్వర్గం వెళతారని శాస్త్ర వచనం, చీకటి ఉండగా స్నానం చేయని వారు నరక కూపంలో పడతారని, అందుకే తెలవార కుండా ఈరోజు అభ్యంగన స్నానం చేయాలని నిర్దేశం. ప్రతీ మాసంలోనూ బహుళ చతుర్దశి మాస శివరాత్రి. ఆనాడు కాని, మరు నాడు కాని తెల్లవార కుండా అభ్యంగన స్నానం చేయకూడదనే నిషేధం హిందూ సమాజంలో ఉంది. అయితే ఆశ్వయుజ బహుళ చతుర్దశికి అమావాస్య చూడరు. పైగా ఈనాడు అభ్యంగన స్నానం విధిగా చేయాలని వ్రత చూడామణి మున్నగు గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. స్నానం చేస్తుండగా తలచుట్టూ దీపం తిప్పడం, టపాసులు కాల్చడం ముఖ్య ఆచారం. వధకు పూర్వం నరకాసు రుడు శ్రీకృష్ణుడు దైవాంశ సంభూతుడని తెలుసుకుని, పరమాత్ముని క్షమాభిక్ష కోరాడు. ఆ పరంధాముడు మన్నించాడు. క్షమా భిక్ష కారణంగానే నరకుడు తనకూ, తన మరణ దినం నాడు స్నానం చేసే వారికీ పాప విముక్తి సంపాదించు కున్నాడు, వేకువ జామునే తైలాభ్యంగన స్నానం చేసి, యమ తర్పణం చేసే వారికి యమ దర్శనం లేదని శాస్త్రం వివరిస్తున్నది. ఆశ్వయుజ బహుళ త్రయోదశి, చతుర్దశి తిథుల మధ్య కాలంలో శ్రీకృష్ణుడు నరకా సురుడిని సంహరించిన సందర్భాన్ని పురస్కరించుకుని ఏడా ఈ దినాన పండువ జరుపుకోవడం ఆచారమైనది.

### స్నాన సమయం

బహుళ చతుర్దశి నాడు చంద్రోదయం ఇరవై ఎనిమిది గడియలకు అవుతుంది. అప్పటికి ఒక గంట మాత్రమే రాత్రి మిగిలి ఉంటుంది. చంద్రుడు ఉండగానే తెల్లవారు జామున తలంటి పోసుకో వాలి, తిలవైలంలో లక్ష్మీదేవి ఉంటుందనే భావనతో చతుర్దశి నాడు నువ్వుల నూనెతో తలంటు కోవడం సంప్రదాయం.

### స్నాన జలం

ఈనాడు జలమందు గంగాదేవి కళలు సమాహితమై ఉంటాయని శాస్త్ర వచనం. అభ్యంగన స్నానమునకు కావలసిన నీటిని పూర్వదిన రాత్రియందే పాత్రలందు నింపి, ఆ నీటిలోనికి జలాది దేవతను ఆహ్వానించి, సకల మహానదీ దివ్య తీర్థ సాన్నిధ్య ము ను కలుగ చేసి, పూజించి, ఆ నీటినే ఉదయాత్పూర్వము స్నానమాచరించాలని వివరించ బడింది.

### ఇతర విధులు

స్నాన సందర్భంలో మరికొన్ని విధులు నిర్దేశితాలు. స్నానానికి ఉత్తరేణి, తుమ్మి తగిలిన చెట్ల కొమ్మలతో కలియబెట్టి, కలి పిన జలంలో విద్యుత్ ఉత్పాదనం అవుతుంది కనుక ఓషధుల సమ్మిళితమైన సదరు నీరు ఆరోగ్యకరం కనుక అలా వినియోగించాలి. నరక బాధ తప్పించేందుకు ఉత్తరేణి ఆకులను తలపై ఉంచు కుని, దక్షిణాభిముఖంగా కూర్చుని, 14 నామాలతో యమ ధర్మరాజుకు తర్పణం చేయాలి. ఈదినం తిలలతో చేసిన పిండి వంటలను తప్పక తినాలి. ప్రదోష కాలమందు దీప దానం చేయాలి. దేవాలయాలలో, మఠాలలో దీప పంక్తులుంచాలి.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## టీ20 ప్రపంచకప్‌లో

# నేడు కీలక పోరు

### పాక్‌తో తలపడనున్న టీమిండియా

### గతానుభవాలతో పట్టుదలగా ఉన్న రోహిత్ సేన

**మెల్‌బోర్న్,అక్టోబర్22:** టీ20 ప్రపంచకప్‌లో భాగంగా దాయాది పాకిస్థాన్‌తో పోరుకు భారత్ సిద్ధమవుతోంది. సూపర్-12లో భాగంగా ఈ రెండు జట్ల మధ్య ఆదివారం మ్యాచ్ జరగనుంది. చిరకాల ప్రత్యర్థులు తలపడే ఈ మ్యాచ్‌లో ప్రపంచకప్‌కు ఊపురానుంది. గతేడాది దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ చేతిలో దారుణ పరాభవానికి గురైన భారత్ కసితో ఉంది. పాకిస్థాన్‌ను ఎలాగైనా దెబ్బ కొట్టాలని చూస్తున్న భారత్ జట్టు కూర్పుపై దృష్టి సారించింది. ఆస్ట్రేలియాతో జరిగిన సన్నాహక మ్యాచ్‌లో అర్ధ సెంచరీ సాధించిన కేఎల్ రాహుల్‌తో కలిసి రోహిత్ శర్మ ఓపెనర్లుగా దిగే చాన్స్ ఉంది. రోహిత్ శర్మ కూడా ఫామ్‌లోకి వచ్చి బ్యాట్ ఝుళిపిస్తే జట్టును అడ్డుకోవడం పాకిస్థాన్‌కు సాధ్యం కాదు. రోహిత్ బ్యాట్ నుంచి భారీ స్కోరు రాక చాలా రోజులైంది. ఈ నేపథ్యంలో అతడు కనుక బ్యాట్‌కు పనిచెప్తే పరుగుల వరద పారడం ఖాయం. ఇప్పటి వరకు జరిగిన మూడు ప్రాక్టీస్ మ్యాచుల్లోనూ రోహిత్ ఆశించిన స్థాయిలో రాణించకపోవడం అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. కాబట్టి పాకిస్థాన్‌తో జరిగే కీలక మ్యాచ్‌లో అయినా ఫామ్‌లోకి వస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. రోహిత్, కేఎల్ రాహుల్ శు భారంభాన్ని అందిస్తే ఆ తర్వాత వచ్చే కోహ్లీ మిగతా పని కానిస్తాడు. ఆసియా కప్‌లో సెంచరీ సాధించి మూడేళ్ల ఎదురు చూపులకు ఫుల్‌స్టాప్ పెట్టిన కోహ్లీ ప్రపంచకప్‌లోనూ అదే జోరు కొనసాగించాలని చూస్తున్నాడు. నాలుగో



స్థానంలో క్రీజులోకి వచ్చే సూర్యకుమార్ యాదవ్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల జరిగిన మూడు ప్రాక్టీస్ మ్యాచుల్లోనూ సూర్యకుమార్ పరుగుల వర్షం కురిపించాడు. సూర్య కనుక అదే జోరు కొనసాగిస్తే భారత్‌ను కాచుకోవడం పాక్‌కు కష్టమవుతుంది. ఐదారు స్థానాల్లో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ దిగే అవకాశం ఉంది. బౌలింగ్‌లోనూ ఓ చెయ్యేస్తే ఫుల్‌టైం బౌలర్లపై ఒత్తిడి తగ్గుతుంది. జడేజా లేని లోటును పూడ్చాల్సిన బాధ్యత అక్షర్ పటేల్‌పై ఉంది. ఇక, వికెట్ కీపర్‌గా రిషభ్ పంత్‌కు బదులుగా అనుభవజ్ఞుడైన దినేశ్ కార్తీక్‌ను బరిలోకి దించే అవకాశాలే ఎక్కువ ఉన్నాయి. దీనికి తోడు ప్రాక్టీస్ మ్యాచుల్లో పంత్ దారుణంగా విఫలం కావడం కూడా ఇందుకు మరో కారణం. ఫినిషర్‌గా కార్తీక్‌కు ఇప్పటికే మంచి పేరుంది. చివర్లో సిక్సర్ల వర్షం కురిపించి మ్యాచ్‌ను మలుపు తిప్పగలడు. చాహల్, రవిచంద్రన్ అశ్విన్‌లలో ఒకరు బరిలోకి దిగే అవకాశం ఉంది. పేసర్లుగా భువనేశ్వర్ కుమార్, మహ్మద్ షమీ, అర్షదీప్ సింగ్‌ల తుది జట్టులో చోటు కోసం పోటీ పడుతున్నారు. పిచ్ కండిషన్ బట్టి ఆ రోజు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

### మా దృష్టి అంతా టీ20 ప్రపంచ కప్‌పైనే ఉంది

ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న టీ20 ప్రపంచ కప్‌పైనే ప్రపంచ మేటి క్రికెట్ జట్లన్నీ దృష్టిపెట్టాయి. సూపర్-12 మ్యాచ్ లు కూడా ప్రారంభమయ్యాయి. సూపర్-12 మొదటి మ్యాచ్ లోనే అతిథ్య ఆస్ట్రేలియా జట్టుకు బిగ్ షాక్ తగిలింది. మొదటి మ్యాచ్‌లో న్యూజిలాండ్ పై భారీ తేడాతో ఓడిపోయింది కంగారు జట్టు. టీ20 వరల్డ్ కప్ వేళ.. 2023 ఆసియా కప్ పై చర్చ కూడా సాగుతోంది. వాస్తవానికి 2023లో ఆసియా కప్ పాకిస్తాన్ లో జరగాల్సి ఉంది. అయితే ఆసియా కప్ 2023 టోర్నీ కోసం టీమ్‌ఇండియా పాకిస్థాన్‌లో పర్యటించదని.. తటస్థ వేదికలపైనే ఆడతామని బీసీసీఐ కార్యదర్శి, ఏసీసీ అధ్యక్షుడు జై షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్నే రేపాయి. ఈ వ్యాఖ్యలపై ఘాటుగానే స్పందించిన పాకిస్తాన్ క్రికెట్ బోర్డు.. అలా చేస్తే భారత్ వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్‌లో పాల్గొనబోమని ప్రకటించింది. ఈ విషయమై తాజాగా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. ప్రస్తుతం తమ దృష్టంతా టీ20 ప్రపంచకప్ టోర్నీపైనే అని.. భవిష్యత్తు టోర్నీల గురించి బీసీసీఐ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

# కోవర్టులపై నిఘా..!

(మొదటి పేజీ తరువాయి)

వ్యూహం మార్చినట్లు తెలుస్తోంది. స్వామి గౌడ్, దాసోజు పార్టీ మారడం తో వ్యూహం చేంజ్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. వీరిద్దరు పార్టీ మారడానికి ముందురోజు వరకు మునుగోడు బీజేపీ స్టీరింగ్ కమిటీ సభ్యులుగా వ్యవహరించారు. ఆ టైమ్ లో బై పోల్ ప్లానింగ్ మీటింగ్స్ లో పాల్గొన్నారు. టిఆర్ఎస్ లో ఆ ఇద్దరూ చేరడంతో ఎన్నికల ఎలాన్ మార్చాలని పార్టీ హై కమాండ్ ఆదేశాలు జారీచేసింది. పోల్ మేనేజ్ మెంట్ పై బీజేపీ నేతలు కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. వేగులు ఎవరు.. పార్టీకి కట్టుబడి పనిచేసే వారు ఎవరు అనేదానిపై బిజేపీ లో కన్ఫ్యూజన్ నెలకొంది. దీంతో వ్యూహం మార్చి ముందుకెళ్లాలని నిర్ణయించింది. బీజేపీలో ఉంటూ పక్కాపార్టీకి మద్దతుగా పనిచేస్తున్న వారు ఎవరు.. ఇక్కడి సమాచారాన్ని అక్కడికి చేరవేస్తోంది ఎవరు అనేదానిపై ప్రధాన దృష్టి పెట్టింది తెలంగాణ బీజేపీ. వాస్తవానికి మునుగోడు ఉప ఎన్నికను ఓ విధంగా బీజేపీ కోరి తెచ్చుకుందనే చెప్పుకోవాలి. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరడం ద్వారా ఉప ఎన్నిక అనివార్యమైంది. అయితే తెలంగాణ వ్యాప్తంగా బలపడేందుకు ఇతర పార్టీల్లోని కీలక నాయకులను చేర్చుకునేందుకు బీజేపీ పక్కా వ్యూహంతో వెళ్లే క్రమంలో బోల్తా కొట్టింది. బీజేపీ నుంచి అమిత్ షా, టీఆర్ఎస్ నుంచి సీం కేసీఆర్ ఈ ఉప ఎన్నిక బాధ్యతలను నేరుగా పర్యవేక్షిస్తుండటంతో దీనికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. అందుకే తమ పార్టీ నుంచి ఎటువంటి సమాచారం లీక్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమలం పార్టీ భావిస్తోంది.

## బిజెపితో తెగదెంపులు చేసుకుంటే ఆ పదవెందుకు?

### రాజ్యసభ డిప్యూటీపై నితీశ్‌కు పికె ప్రశ్న

**పాట్నా,అక్టోబర్22(ప్రజామంటలు):** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ మధ్య గతకొంతకాలంగా మాటల యుద్ధం నడుస్తోంది. ఇద్దరూ ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. నితీశ్ కుమార్‌కు బీజేపీతో ఇంకా సంబంధాలు ఉన్నాయంటూ ప్రశాంత్ కిషోర్ ఇటీవల ఆరోపించగా, పబ్లిసిటీ కోసం ప్రశాంత్ కిషోర్ చాలా మాట్లాడతాడంటూ నితీశ్ ఎద్దేవా చేశారు. ఈనేపథ్యంలో తాజాగా నితీశ్ ను టార్గెట్ చేస్తూ ప్రశాంత్ కిషోర్ ఓ ట్వీట్ చేశారు. నిజంగా నితీశ్ కుమార్ బీజేపీతో తెగదెంపులు చేసుకొని ఉంటే జేడీయూ ఎంపీ హరివంశ్ నారాయణ్ సింగ్ రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఇంకా ఎందుకు కొనసాగుతున్నారని ప్రశ్నించారు. మీరు నిజంగా బీజేపీని వదిలేసి ఉంటే.. ఆ పదవికి హరివంశ్‌తో రాజీనామా చేయించాలన్నారు. రాజీనామాకు హరివంశ్ ఒప్పుకోకపోతే చర్యలు తీసుకోవాలని ప్రశాంత్ కిషోర్ ట్విట్టర్ వేదికగా నితీశ్ కు సూచించారు. ఎప్పుడూ రెండు పడవల్లో ప్రయాణం చేయొద్దని నితీశ్ కు ప్రశాంత్ కిషోర్ సలహా ఇచ్చారు. ఎన్డీఏతో తెగదెంపులు చేసుకున్న నితీష్..ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి బీహార్ లో కొత్త సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అక్టోబర్ 21 నాటికి నితీశ్‌కుమార్ ముఖ్యమంత్రి పదవి చేపట్టి 17 సంవత్సరాలు అయ్యింది. ఇందులో14 ఏళ్లు బీజేపీతోనే ఆయన ప్రభుత్వాన్నినడిపారు.

## డిసిసి అధ్యక్షులంతా రేవంత్ వెంటే

### భువనగిరి డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్

**యాదాద్రి భువనగిరి,అక్టోబర్22:** రాష్ట్రంలోని డీసీసీ అధ్యక్షులందరూ పీపీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి అండగా ఉంటారని భువనగిరి డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చెప్పారు. రేవంత్ అధైర్యపడొద్దని, ఆయనకు భరోసాగా తామంతా ఉన్నామని చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కోయాలగూడెం వద్ద 13 జిల్లాల డీసీసీ అధ్యక్షులు సమావేశమయ్యారు. పార్టీలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, మునుగోడు ఉప ఎన్నిక, రాహుల్ గాంధీ పాదయాత్రపై చర్చించారు. ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందిస్తున్నామని చెప్పిన మంత్రి కేటీఆర్.. ఎక్కడ ఇస్తున్నారో చూపించాలని కుంభం అనిల్ కుమార్ రెడ్డి సవాల్ విసిరారు. మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు వేల కోట్లు ఖర్చు చేస్తున్నాయని ఆరోపించారు. చివరకు మునుగోడులో కోళ్లు, మేకలు కూడా దొరకడం లేదన్నారు. మరోవైపు ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆడియో కాల్ పై మాట్లాడేందుకు నిరాకరించారు.

## ఉప ఎన్నికలో దూకుడు పెంచిన టిఆర్ఎస్

### రంగంలోకి దిగిన పలువురు మంత్రులు

### గ్రామాల్లో నేరుగా ఓటర్లను కలుస్తూ ఓట్ల అభ్యర్థన

**నల్లగొండ,అక్టోబర్22:** మునుగోడు ఉపఎన్నిక ప్రచారంలో టీఆర్ఎస్ పార్టీ దూసుకుపోతున్నది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తరపున విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. ప్రతి ఇంట్లో ప్రభుత్వ పథకాల లబ్దిదారుడు ఉన్నారని



గుర్తుచేస్తున్నారు. కూసుకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని కోరుతున్నారు. సంస్థాన్ నారాయణపురం మండంలో మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుస్తున్నారు. టీఆర్ఎస్‌కు ఓట్లేయాలని అభ్యర్థిస్తున్నారు. ఇక నాంపల్లి మండలం చి÷-టటెంపహాడ్‌లో దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌తో కలిసి టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రోడ్ షో నిర్వహిస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంట్రాక్టుల కోసం బీజేపీకి అమ్ముడు పోయారని విమర్శించారు. ఆయన స్వార్థం వల్లే మునుగోడు ఉపఎన్నిక జరుగుతున్నదన్నారు. నాలుగేండ్లుగా నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. టీఆర్ఎస్ గెలుపుతోనే మునుగోడు అభివృద్ధి సాధ్యమని చెప్పారు.

## భారీగా పట్టుబడుతున్న డబ్బు

### ఉపఎన్నికతో ముమ్మర తనిఖీలు

**హైదరాబాద్,అక్టోబర్22:** మునుగోడు ఉపఎన్నిక వేళ హైదరాబాద్ సహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పెద్దమొత్తంలో డబ్బు పట్టుబడుతున్నది. శుక్రవారం హైదరాబాద్‌లో రూ.కోటి 10 లక్షల హవాలా డబ్బును పోలీసులు సీజ్‌చేసిన విషయం తెలిసిందే. తాజాగా యాదాద్రి జిల్లా చౌటుప్పల్ సమీపంలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద ఓ కారులో రూ.20 లక్షలు లభించాయి. శనివారం ఉదయం టోల్‌గేట్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా.. విజయవాడ వైపు నుంచి హైదరాబాద్ వస్తున్న కారులో డబ్బును గుర్తించారు. అయితే ఆ మొత్తానికి సంబంధించి పత్రాలను చూపించకపోవడంతో డబ్బును, కారును పోలీసులు సీజ్ చేశారు. డబ్బును తరలిస్తున్న అభిషేక్ అనే వ్యక్తిని ప్రశ్నిస్తున్నారు.

కాగా, ఈ నెల 18న మునుగోడు నియోజయకవర్గంలోని గట్టుప్పల్ శివారులో రూ.19 లక్షల నగదు పట్టుబడింది. అంతకుముందురోజు మునుగోడు మండలం చల్మెడ చెక్‌పోస్ట్ వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌కు ఏకంగా కోటి రూపాయల నగదు చిక్కింది. ఇదే చెక్‌పోస్టు వద్ద ఈనెల 13న ఓ కారులో రూ.13 లక్షలు పట్టుబడిన విషయం తెలిసిందే.

# మునుగోడులో బిజెపికి ఎదురుదెబ్బ

### చేరికలతో గట్టి సమాధానం చెప్పేలా టిఆర్ఎస్

### బిజెపి రాజకీయాలను ఆదిలోనే తుంచే యత్నం

### వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న సిఎం కెసిఆర్

### స్వామిగౌడ్, దాసోజుల రాకతో మారనున్న రాజకీయం

**హైదరాబాద్,అక్టోబర్22(ప్రజామంటలు):** దెబ్బకు దెబ్బ అన్న తీరులో అధికార టిఆర్ఎస్ బిజెపికి గట్టి షాక్ ఇచ్చింది. చేరికలతో టిఆర్ఎస్ పని అయిపోయిందని చంకలు గుద్దుకుంటున్న బిజెపికి దిమ్మతిరగే షాక్ ఇచ్చింది. ఈ పరిణామం ఇలాగే సాగితే బిజెపి పప్పులు ఉడకవు. మునుగోడులో రాజకీయ క్షణంక్షణం అనేక మలుపు తిరుగుతుడండంతో రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి. ఉపఎన్నిక ముగిసే నాటికి రాజకీయాల్లో మరిన్ని అనూహ్య పరిణామాలు చోటుచేసుకోవడం ఖాయమన్న ప్రచారం కూడా సాగుతోంది. ప్రస్తుతం టిఆర్ఎస్ జోరు చూస్తుంటే?. ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా మునుగోడు ఉపఎన్నిక ద్వారా బిజెపి, కాంగ్రెస్‌కు గట్టి షాక్‌ను ఇవ్వబోతున్నట్లు సంకేతం ఇచ్చారు. మునుగోడులో గెలవడం, చేరికలకు చెక్ పెట్టడం ఇప్పుడు ప్రధాన ఎజెండాగా టిఆర్ఎస్ పనిచేస్తోంది. గారడీ మాటలతో ఎంతోకాలం ప్రజలను నమ్మించలేమని గుర్తించాలి. కేవలం బిజెపి మాటలే తప్ప చేతల్లో ఎక్కడా ప్రజలకు అండగా నిలిచి సందర్భాలు లేవు. గులాబీ పార్టీ నుంచి ఒక్కనేతను కాషాయ పార్టీ గుంజుకుంటే.. పార్టీ ఏకంగా ఐదారు అగ్రనేతలనే కారెక్కిచ్చింది. ముల్లును ముల్లుతోనే తీయలన్న సూత్రాన్ని కెసిఆర్ బాగా పాటిస్తున్నారు. టిఆర్ఎస్ నుంచి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్‌ను బిజెపిలో చేర్చుకోవడంతో అదే సామాజిక వర్గం చెందిన నేతలతో పాటు ఇతర నేతలను కూడా భారీ స్థాయి గులాబీ గూటికి విధం గా కెసిఆర్ రచించిన వ్యూహాలు పక్కాగా అమలు జరిగాయి. పనిలో పనిగా మునుగోడు ఉపఎన్నికలో బిజెపికి కీలక నేతలుగా వ్యవహరిస్తున్న వారందరికి గులాబీ పార్టీ వల విసిరిందన్న ప్రచారం కూడా సాగుతోంది. వారిలో కూడా చాలా మంది నేతలు



టిఆర్ఎస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకునే అవకాశాలు ఉన్నట్లు బిజెపిలో గుసగుసలు వినిపిస్తున్నాయి. మొత్తంగా భారతీయ జనతా పార్టీకి షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. ఆ పార్టీకి చెందిన అగ్రనేతలంతా కమలం పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. 'కారు' గూటికి చేరుకుంటున్నారు. ఆ జాబితా అంతకంతకు పెరుగుతోంది. ఈ పరిణామాలు కాషాయ పార్టీ ని తీవ్రస్థాయిలో కలవరానికి గురి చేస్తుండగా, అధికార టిఆర్ఎస్ పార్టీలో మరింత జోష్‌ను నింపుతోంది. ఢిల్లీ పర్యటన తరువాత టిఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ప్రత్యేకంగా మునుగోడుపై ఫోకస్ పెట్టారు. దీంతో రాష్ట్ర రాజకీయాల్లో శరవేగంగా అనూహ్య పరిణామాలు జరుగుతున్నాయి. మునుగోడు ఉపఎన్నికకు ముందు బిజెపికి షాకిచ్చేలా సిఎం కెసిఆర్ పావులు కదుపుతున్నారు. దీంతో అధికార టిఆర్ఎస్‌లోకి చేరికలు మరింత జోరందుకున్నాయి. ఆలేరు మాజీ శాసనసభ్యుడు బూడిద బిక్షమయ్య గౌడ్ బిజెపికి గుడ్‌బై చెప్పి కారెక్కగా.. తాజాగా శాసనమండలి మాజీ చైర్మన్, బిజెపి అగ్రనాయకుడిగా కొనసాగుతున్న స్వామిగౌడ్‌తో పాటు యువనేత దాసోజు శ్రవణ్ గులాబీ గూటికి చేరుకున్నారు. వీరితో పాటు బిజెపికి చెందిన ఇద్దరు సిట్టింగ్ శాసనసభ్యులు, మరో ఇద్దరు మాజీ ఎంపిలను సైతం టిఆర్ఎస్‌లోకి తీసుకొ చ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. వీరితోనూ కెసిఆర్ ఇప్పటికే ప్రాథమికంగా చర్చలు జరిపినట్లుగా టిఆర్ఎస్ వర్గాల్లో ప్రధానంగా వినిపిస్తోంది. దీపావళి పండుగ అనంతరం వారి చేరికలు ఉండే అవకాశముందని తెలుస్తోంది. దీంతో కాంగ్రెస్, బిజెపి నేతలనే కాకుండా గతంలో ఉద్యమంలో పని చేసి టిఆర్ఎస్‌లో కీలకంగా వ్యవహరించిన పార్టీని వీడి వెళ్లిన నేతలను తిరిగి సొంత గూటికి రప్పించే ప్రయత్నాల్లో సిఎం కెసిఆర్ ఉన్నారని తెలుస్తోంది. ఇందుకోసం ఆపరేషన్ ఆకర్ష్‌ను పూర్తిస్థాయిలో అమలు చేసే అంశంపై దృష్టి సారించారు. వలస నేతలతో బలం పుంజుకున్నామని చెప్పే ప్రయత్నం చేస్తున్న కమలనాధులకు.. వలసలతోనే చెక్ పెట్టాలనే యోచనలో కెసిఆర్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే గతంలో తనతో పని చేసిన ఉద్యమ నేతలకు కెసిఆరే స్వయంగా ఫోన్ చేసి మాట్లాడి.. తిరిగి పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీని వీడిన ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యుడు ఏనుగు రవీందర్ రెడ్డితోనూ కెసిఆర్ మాట్లాడారని రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. అయితే వారు కెసిఆర్ ఫోన్‌లో అందుబాటులోకి రాలేదని సమాచారం. ఈ నేపథ్యంలో వారి కోసం ప్రత్యేకంగా దూతలను పంపిస్తున్నారని తెలుస్తోంది. వారు తిరిగి పార్టీలోకి వస్తే సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉండగా కెసిఆర్ స్వయంగా తమకు ఫోన్ చేసి మాట్లాడటంతో చాలా మంది నేతలు తిరిగి కారెక్కేందుకు సిద్ధమవుతున్నారన్న ప్రచారం జోరుగా వినిపిస్తోంది. అలాగే కాంగ్రెస్ పార్టీలో ఉన్న మరికొందరు నేతలను కూడా కారెక్కించేందుకు ఏర్పాట్లు శరవేగంగా జరుగు తున్నాయి.

## జీఎస్ఎల్వీ మార్క్ -3 రాకెట్ ప్రయోగం

### చెంగాళమ్మ ఆలయంలో ఇస్రో ఛైర్మన్ పూజలు

**నెల్లూరు,అక్టోబర్22(ప్రజామంటలు):** జీఎస్ఎల్వీ మార్క్ -3 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుతూ ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ నెల్లూరు జిల్లాలోని సూళ్లూరుపేటలో గల శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి శనివారం అర్ధరాత్రి 12.07 గంటలకు రాకెట్ జీఎస్ఎల్వీ-మార్క్ 3 (ఎల్వీ-ఎం3)ను ప్రయోగించనున్నారు. ఇందుకు కౌంట్ డౌన్ ప్రక్రియ సజావుగా సాగి ప్రయోగం విజయవంతం కావాలని పూజలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. యూకే దేశంతో 108 ఉపగ్రహాల ఒప్పందంలో భాగంగా తొలి విడతలో 36 ఉపగ్రహాలతో జీఎస్ఎల్వీ మార్క్ ? 3 ప్రయోగిస్తున్నామని చెప్పారు. 5,200 కిలోల బరువు కలిగిన ఈ 36 ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నామని వివరించారు. రాకెట్ భూమి నుంచి ఎగిరిన అనంతరం 16.21 నిమిషాల్లో 36 ఉపగ్రహాలను లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెడుతుందన్నారు. ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరిన అనంతరం యూకేకి చెందిన గ్రౌండ్‌స్టేషన్ సిబ్బంది వాటిని తమ ఆధీనంలోకి తీసుకుంటారని చెప్పారు. 36 ఉపగ్రహాలు పూర్తిగా కమ్యూనికేషన్స్‌కు సంబంధించినవే అని అన్నారు. ఈ ఏడాదిలో పీఎస్ఎల్వీ, ఎస్ఎల్వీ రాకెట్ల ప్రయోగాలు చేపడతామన్నారు. 2023 మార్చిలోపు మరో నాలుగు ప్రయోగాలు చేపట్టనున్నట్లు సోమనాథ్ వెల్లడించారు

## మాయమాటలతో బిజెపి మోసాలు

### జాగ్రత్తగా ఉండకపోతే ముప్పు

### ప్రచారంలో ప్రజలను హెచ్చరించిన ఎర్రబెల్లి

**చండూరు,అక్టోబర్22(ప్రజామంటలు):** మునుగోడు ఎన్నికల్లో ఓటర్లకు మాయమాటలు చెప్పి గెలిచేందుకు మరోసారి చేస్తున్న బీజేపీ మోసాన్ని



ప్రజలు గుర్తించాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మునుగోడు ఉపఎన్నికల్లో భాగంగా చండూర్ మున్సిపాలిటీ 2, 3 వార్డులకు సంబంధించిన యువ సమ్మేళనం సభలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక, హుజూరాబాద్ లో ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రస్తుతం మునుగోడు ఎన్నికల్లోనూ అదే హామీతో ఓటర్లను మభ్యపెడుతుందని ఆరోపించారు. బీజేపీ పాలనలో నిత్యావసర ధరలు పెంచారని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేశారని విమర్శించారు. బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి గుజరాత్ లో కాంట్రాక్ట్ పనుల కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలను తీసుకొచ్చారని పేర్కొన్నారు. బీజేపీ అభ్యర్థి ఇస్తున్న హామీలకు మోదీ బాధ్యత వహిస్తాడా అని ప్రశ్నించారు. నల్గొండ జిల్లాలో ఎ÷-లోరైడ్ రక్కసిని తొలగించిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. ఇంటింటికి మంచినీరు, పింఛన్లు, యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న టీఆర్ఎస్‌కు అండగా నిలవాలని, అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులకు సత్వర న్యాయ సేవలు

- కోర్టుల్లో అవసరమైన మేర మౌళిక సదుపాయాలు
- వనపర్తి జిల్లా కోర్టు ప్రధాన భవన ప్రారంభోత్సవంలో నిరంజన్

**వనపర్తి,అక్టోబర్22(ప్రజామంటలు):** తెలంగాణలో సామాన్యులకు సత్వర న్యాయ సేవలందించేందుకు గాను కోర్టులో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చిత్తశు



ద్ధితో చర్యలు తీసుకుంటుందని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కోర్టు ప్రధాన భవనంతో పాటు సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ సమాజంలో నేరాల స్వరూపం, స్వభావం మారుతున్నందున దానికి అనుగుణంగా న్యాయవాదులు తమ వృత్తిలో నైపుణ్యతను పెంచుకోవాలని సూచించారు. గతంలో సామాన్యులు నేరాలు చేసే వారని, ప్రస్తుతం చదువుకున్నవారు నేరాల్లో ఉంటున్నారని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందిన నాటినుంచి వివాదాలు, నేరాలు వాటి రూపు మార్చుకున్నాయని అన్నారు. కోర్టులకు మౌలిక సౌకర్యాలు కోసం ఎన్ని నిధులైన అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని పేర్కొన్నారు. జస్టిస్ నాగార్జున మాట్లాడుతూ ఇదే కోర్టులో కెరీర్ ప్రారంభించి హై కోర్టు జడ్జి స్థాయికి ఎదిగానని అన్నారు. న్యాయవాదులు ఎప్పటికప్పుడు స్కిల్స్ పెంచుకోవాలని, సీనియర్స్ వద్ద నేర్చుకోవాలని సూచించారు. ప్రజలకు న్యాయవ్యవస్థ మీద ఉన్న విశ్వాసం పెంపొందించాలని తెలిపారు. వనపర్తి కి మరో రెండు కోర్టులు రానున్నాయని వెల్లడించారు. ప్రభుత్వం కోర్టుల సముదాయానికి 20ఎకరాలు కేటాయించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి సాంబశివ నాయుడు, న్యాయవాదులు, అధికారులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### మాజీఎంపి బూర ప్రచారంలో బిజెపి, టిఆర్ఎస్

## కార్యకర్తల మధ్య తోపులాట

**యాదాద్రి,అక్టోబర్22:** మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ జై కేసారంలో భువనగిరి మాజీ ఎంపీ, బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఆయనకు చేదు అనుభవం ఎదురైంది. ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్‌ను విమర్శిస్తుండగా జై కేసారం గ్రామస్థులు, టీఆర్ఎస్ కార్యకర్తలు బూర నర్సయ్య గౌడ్‌ను అడ్డుకున్నారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ క్రమంలో టీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# పెట్రో ధరలతో సామాన్యుడి నడ్డి విరిచారు

### సెస్సులు తగ్గించి పెట్రో ధరలు తగ్గించాలి

### ఆయిల్ కంపెనీలకు రాయితీలు..మహిళలకు భారమా

### ప్రధాని మోడీపై మంత్రి కెటిఆర్ విమర్శలు

**రంగారెడ్డి,అక్టోబర్22(ప్రజామంటలు):** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. మోదీ పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరగ్గొడుతున్నాడని ధ్వజమెత్తారు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని మోదీని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని మన్నెగూడలో నిర్వహించిన లారీ యజమానుల, డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో సరుకు రవాణా రంగం సమస్యలను అర్థం చేసుకున్నామని కేటీఆర్ తెలిపారు. కానీ కేంద్రంలో ఉన్న ప్రభుత్వానికి సరుకు లేదు. మాట్లాడితే ఇతరుల మీద నెపాన్ని తోసేస్తారు. ముడి చమురు ధర పెరగలేదు కానీ.. పెట్రోల్ ధరలు పెరిగాయి. తెలంగాణలో పెట్రోల్, డీజిల్ రేట్ల విషయంలో పన్నులు పెంచలేదు. కేంద్రమే అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ విధించి, రూ. 30 లక్షల కోట్లను తీసుకుంది. రాష్ట్రాలకు వాటా ఇవ్వకుండా మొత్తం వారే తీసుకుంటున్నారని కేటీఆర్ నిప్పులు చెరిగారు. పెట్రోల్ ధరలు తగ్గించాలని ఒక ప్రెస్‌మీట్‌లో కేసీఆర్‌ను ఓ జర్నలిస్టు అడిగారు. పెంచిన సన్నాసే తగ్గించాలని కేసీఆర్ చెప్పారు. మోదీని డిమాండ్ చేస్తున్నా.. దోచుకున్నది చాలు.. ఇకనైన సెస్సులు రద్దు చేసి లీటర్ పెట్రోల్‌ను రూ. 70కి, లీటర్ డీజిల్‌ను రూ. 65కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్రూడాయిల్ ధరలు మారలేదు. కానీ అడిషనల్ డ్యూటీలు, సెస్సులు వేసి సామాన్యుడి నడ్డీ విరగ్గొడుతున్నడని మోదీపై కేటీఆర్



మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగినప్పుడు అన్నిరేట్లు పెరుగుతాయి. నిత్యవసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. మాటలు పెద్దవి పెద్దవి మాట్లాడారు. కానీ చేసిందేమీ లేదు. ఒక్కడు ధనవంతుడైతే నల్లగొండ రూపు రేఖలు మారుతాయా అని ప్రశ్నించారు. సిలిండర్ ధర ఒకప్పుడు రూ. 400 ఇవాళ మాత్రం రూ. 1200లకు పెరిగింది. ఆయిల్ కంపెనీలకు రూ. 22 వేల కోట్ల రాయితీలు ఇచ్చారు. ఆయిల్ కంపెనీలకు రాయితీలు ఇస్తావు.. ఆడబిడ్డలకు ఎందుకు రాయితీలు ఇవ్వరు అని ప్రశ్నించారు. సెస్సులు రద్దు చేసి పెట్రోల్, డీజిల్ ధర తగ్గించాలని.. కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జన్ ధన్ పేరుతో 15 లక్షలు పడతాయని కేంద్రం చెప్పింది. కాని ఒక్క లబ్దిదారుని ఖాతాలో కూడా పైసా పడలేదని చెప్పారు. గతంలో సిలిండర్ ధర రూ.400 ఉంటే ఇప్పుడు రూ.1200లకు పెంచారని మోడీ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయిల్ కంపెనీలు, కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇస్తున్నారు కాని.. ఆడపిల్లకు ఎందుకు రాయితీలు ఇవ్వడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. ఉచిత పథకాలు మంచిది కాదని అంటారు. కానీ కార్పొరేట్ గద్దలకు పదకొండున్నర లక్షల కోట్లు మాఫీ చేసింది. కానీ అదే రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చేందుకు వెనుకాడు తున్నారు. అన్ని వర్గాలను మోదీ మోసం చేశారు. ఎనిమిదేండ్లలో మోదీ ఏం సాధించలేదు. దేశం కోసం మోదీ ఏం చేయలేదు. అన్ని కంపెనీలను అమ్ముతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇవాళ పరిశ్రమలు పెరుగుతున్నాయి. ఉత్పత్తి అవకాశాలు పెరుగుతున్నాయి. సరుకు రవాణా అవకాశాలు పెరుగుతున్నాయి. మరింత డిమాండ్ వస్తది మీ రంగానికి. రాష్ట్రం ప్రశాంతంగా ఉంటే ఉత్పత్తి, సంపద పెరుగుతుంది. అందరూ బాగుంటారు. అందరి మీ ముఖంలో చిరునవ్వు ఉండాలి. అన్ని రంగాల్లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది. చిల్లరమల్లర రాజకీయాలు చేసే వారికి బుద్ధి చెప్పాలి. లారీ డ్రైవర్లను, యజమానులను, కార్మికులను కడుపులో పెట్టుకుని చూసుకుంటాం. మాకు పేదలు కావాలి.. పెద్దలు కావాలి. మీ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీజేపీ నాయకులు కావాలనే మునుగోడు ఉప ఎన్నికను తీసుకొచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. లారీ ఓనర్లు, డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఒకప్పుడు లారీ ఉందంటే ఆ వ్యక్తికి సమాజంలో చాలా గౌరవం దక్కేదని గుర్తు చేశారు. కానీ నేడు పదుల సంఖ్యలో లారీలున్నా.. లారీ ఓనర్లకు దక్కాల్సినంతా గుర్తింపు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరికో ఉపాధినిస్తున్న లారీ ఓనర్లను గౌరవించాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వంలో జిల్లాకో డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు చేశామని చెప్పారు.

## తమ్ముడే గెలుస్తాడు: వెంకట్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్22:** మునుగోడు ఉపఎన్నికలపై భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుగోడులో కాంగ్రెస్ ఓడిపోతుందని, తన తమ్ముడు గెలుస్తాడని అన్నారు. ఓడిపోయే సీటుకు ప్రచారం ఎందుకని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న వెంకట్ రెడ్డి.. అక్కడ తనను కలిసిన అభిమానులతో మాట్లాడారు. 'మునుగోడులో కాంగ్రెస్ ఓడిపోతుంది.

తాను వెళ్లి ప్రచారం చేసినా మరో 10 వేల ఓట్లు పెరుగుతాయే తప్ప.. కాంగ్రెస్ గెలవదు. ÷నాన్షియల్‌గా కాంగ్రెస్ వీక్‌గా ఉంది. తాను వెళ్తే పైసలు ఎవరు పెడతారు. రెండు అధికార పార్టీలు కొట్లాడుతున్నప్పుడు మనమేం చేయగలుగుతాం. ఓడిపోయే సీటుకు ప్రచారం ఎందుకు. నియోజకవర్గంలో పాదయాత్ర చేద్దామనుకున్నా.

కానీ కాంగ్రెస్‌లో ఒక్కొక్కరిది ఒక్కో గ్రూపు. తాను 25 ఏండ్లు రాజకీయాల్లో ఉన్నాను. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఇప్పుడు ఎంపీగా చేస్తున్నాను. ఇక నాకు రాజకీయాలు చాలు. మునుగోడులో మా తమ్ముడు గెలుస్తాడు' అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

## జనగామ జిల్లా ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్‌కు
# జాతీయ బెస్ట్ టీచర్ అవార్డ్ 2022

**జనగామ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** అల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ హైదరాబాద్ లో నిర్వహించిన జాతీయ బెస్ట్ టీచర్ అవార్డ్ 2022 ను జనగామ



జిల్లా ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్ అవార్డులు వరించాయి. ప్రెస్టన్ నుండి ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి నరసమ్మ, టీచర్ బక్క సుమలత, గవర్నమెంట్ టీచర్ దామేర హెలెన్ మేరీ లకు ఢిల్లీ తెలంగాణ అధికార ప్రతినిధి డాక్టర్ మంద జగన్నాథ్ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్ కరస్పాండెంట్ బక్క ప్రవీణ్ కుమార్ అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

## సర్దార్ పాపన్న విగ్రహ ఏర్పాటుకు రూ. 5,116 అందించిన బుగ్గారం మండల కో ఆప్షన్ సభ్యులు ఎం.డి. అబ్దుల్ రహమాన్

**బుగ్గారం అక్టోబర్ 22 (ప్రజామంటలు):** బుగ్గారం మండల కేంద్రంలో జంబి గద్దె సమీపంలో గౌడ్ సంఘం యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సర్దార్ పాపన్న



విగ్రహం కు తన తరపున 5116 రూపాలు అందించిన బుగ్గారం మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అబ్దుల్ రహమాన్ ఈ సందర్భంగా గౌడ్ సంఘం సభ్యులు యువత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మునుగోడు ప్రచారంలో
# జమ్మికుంట జడ్పీటీసీ శ్రీరాం శ్యామ్

**జమ్మికుంట అక్టోబర్ 22 (ప్రజామంటలు):** మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామంలో శనివారం జమ్మికుంట జడ్పీటీసీ డా.



శ్రీరాం శ్యామ్ ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ.... టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం ఖాయమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు టిఆర్ఎస్ విజయానికి సోపానాలని ధీమా వ్యక్తం చేశాడు. మునుగోడులో బిజెపి అభ్యర్థి ఓటమి ఖాయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం అని రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనే కాకుండా దేశ రాజకీయాల పైన కీలకపాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ జెడ్పిటిసి డాక్టర్ కొప్పుల సైదిరెడ్డి, జమ్మికుంట తెరాస సీనియర్ నాయకుడు మైస మహేందర్, మండల కో ఆప్షన్ మెంబర్ రఫీ, నాయకులు రాజేందర్, సైదులు, కర్ణాకర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# బక్క శాన్విక్ పుట్టినరోజు
## వృద్ధాశ్రమంలో అన్నదానం, ఆర్థిక సహాయం

**జనగామ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ క్యాబ్ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బక్క సునీల్ కుమారుడు బక్క శాన్విక్ పుట్టినరోజు



వేడుక సందర్భంగా జనగామ పట్టణంలోని రాజేశ్వరి అనాథ వృధాశ్రమంలో అన్నదానం నిర్వహించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ పోకల జమున లింగయ్య , మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. సుగుణకర్ రాజు కార్యక్రమాన్ని ఉద్దేశించి జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు ఇప్పుడున్న యువతకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు పానుగంటి ప్రవీణ్ కుమార్, కొయ్యడ రవి, బాలాజీ ట్రావెల్స్ యూనియన్ అధ్యక్షుడు ప్రభాకర్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగును చేపట్టేందుకు
# రైతులు ముందుకు రావాలి

**జనగామ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుకు అవకాశాలు మెండుగా ఉన్నందున పంటను చేపట్టేందుకు రైతులు ముందుకు రావాలని జిల్లా ఉద్యాన వ్యవసాయ శాఖ అధికారులు కేఆర్ లత వినోద్ కుమార్ లు కోరారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని ఉద్యాన శాఖ కార్యాలయంలో ఉద్యాన శాఖ వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా ఆయిల్ ఫామ్ సాగు పంట విశిష్టతపై పాత్రికేయులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ..... జిల్లాలో జల వనరులు సమృద్ధిగా ఉన్నాయని తమ శాఖ ద్వారా 18 వేల ఎకరాల లో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టేందుకు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు చెప్పారు. జిల్లాలో గత సంవత్సరం నుండి ఆయిల్ ఫామ్ సాగును చేపట్టడం జరుగుతున్నదని ఆయిల్ ఫామ్ ను జిల్లాలో మరింత విస్తరింప చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ సంస్థ ముందుకు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలో 6 ఎకరాల్లో సాగు చేసేందుకు 11 నెలల వయసు గల నాలుగు లక్షల మొక్కలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ తోటల సాగు చేపట్టిన నాటి నుండి మొక్కలు కాపు దశ వచ్చేవరకు 3 సంవత్సరంలు అంతర్ పంటల ద్వారా లబ్ధి పొందుతూ ఆయిల్ ఫామ్ తోటలను పెంచవచ్చునన్నారు. నాలుగవ సంవత్సరం నుండి ఆయిల్ ఫామ్ తోటలు కాపుదశకు వస్తాయని ఐదు నుండి ఆరు టన్నులు దిగుమతి వస్తుందని ఐదవ సంవత్సరము నుండి 10 నుండి 16 టన్నుల దిగుబడి వస్తుందని తద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతమవుతారన్నారు. మొక్క ఎదుగుదల లో 150 నుండి 200 లీటర్లు నీరు అవసరం అవుతుందని మొక్క ఎదిగిన తర్వాత సుమారు 300 లీటర్ల వరకు నీరు అవసరం ఉంటుందన్నారు ఎకరానికి లక్ష నుండి లక్షన్నర వరకు ఆదాయం గడించవచ్చునని ఏడు సంవత్సరముల తర్వాత సంవత్సరానికి మూడు లక్షల వరకు ఆదాయం పొందవచ్చు అన్నారు ఇతర నూనె పంటల కన్నా పామాయిల్ పంటలో చీడపీడలు తక్కువగా ఉంటాయని దిగుబడి అధికంగా ఉంటుందన్నారు. దొంగల బెడద కోతుల బెడద ఉండదని తెలియజేశారు కాలుష్యం కూడా ఉండదన్నారు మొక్క కొమ్మలు ఆకులు విత్తనాలు ఎరువుగా ఉపయోగించుకోవచ్చును అన్నారు. గత సంవత్సరం 426 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట సాగు చేయగా 12.9 లక్షల ఆదాయం పొందడం జరిగిందన్నారు. ప్రస్తుత సంవత్సరానికి 6 వేల 46 ఎకరాలను లక్ష్యంగా ఎంచుకొని 1178 రైతుల కు సంబంధించి ఆరువేల పది ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టడం జరిగిందన్నారు త్రికోణ ఆకారంలో ఎకరానికి 57 మొక్కలు వేసుకోవచ్చని చతురస్రకారంలో 50 మొక్కలు కు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు కుక్కలు వేసే ఎందుకో ముందుగా గుంతలు తీసి పెట్టుకోవాలని



తద్వారా వైరస్ తొలగిపోతుందన్నారు డ్రిప్పు ద్వారా మొక్కకు ఒకే తరహాలో నేరుగా నీటి సరఫరా అందించేందుకు అవకాశం ఉన్నందున సన్న చిన్న కారు రైతాంగానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎస్సీ ఎస్టీ రైతులకు డ్రిప్పులో సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో మలబరి తోటలు పెంచేందుకు కూడా అవకాశాలు ఎక్కువగా ఉన్నందున రైతులు ఆసక్తి చూపాలన్నారు ఎకరాకు 25 వేలు షెడ్డు నిర్మాణానికి రెండు లక్షలు అందజేస్తున్నందున రైతుల ఆలోచన చేయాలన్నారు రైతులందరూ వరి పంట పైనే ఆధారపడి ఉన్నారని తద్వారా నష్టపోతున్నారని ఇకనైనా రైతులు గ్రహించి అధిక ఆదాయంతో పాటు స్థిరాదాయాన్నిచ్చే ఆయిల్ ఫాం సాగు పై దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ.... ఉద్యాన శాఖకు చేయూతగా వ్యవసాయ శాఖ అధికారులు కూడా పనిచేస్తారని తెలియజేశారు ఉద్యాన శాఖ వ్యవసాయ శాఖలు ఇకనుండి సంయుక్తంగా రైతులకు సేవలందిస్తాయని అన్నారు రైతులు ఒకే పంట వేసే మూస విధానాన్ని విడనాడాలని మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను చేపట్టి ఆర్థిక అభివృద్ధి చెందాలని కోరారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది సాయన్న

**జనగామ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** జనగామ జిల్లావ్యాప్తంగా ఇటీవల కాలంలో కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అదిసాయన్న డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు సంఘం జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షుడు బి.వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆది సాయన్న మాట్లాడుతూ.... గతంలో ఎన్నడూ లేని విధంగా పంటలు కోతకు వచ్చిన సమయంలో అకాల వర్షాలతో వరి పంటలు నేలవాలగా, పత్తి పంట దెబ్బతిందని అన్నారు. పంట నష్టపోయిన రైతులను అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా, నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు



చర్యలు తీసుకొని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభత్వం యుద్ధ ప్రాతిపాదికన రైతుల రుణాలను 2 లక్షల రూపాయలు మాఫీ చేయాలని, వరికి 3 వెలు, పత్తికి 10 వెలు చెల్లించి కొనుగోలు చేయాలని, వ్యవసాయ మార్కెట్లో వ్యాపారుల దోపిడీ అరికట్టాలని అన్నారు. ప్రభుత్వం రైతు బంధు పేరిట సహాయం ఇస్తున్న మరోపక్క పెరిగిన ఎరువుల ధరలు, డిజిల్, నిర్వహణ భారంతో రైతులు అప్పుల హుభిలో కూరుకు పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో రంగు మారిన ధాన్యంను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపాదికన కొనుగోలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది సాయన్న హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగులందరికీ
# వాహనాలను మంజూరు చేయాలి


**జనగామ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** దివ్యాంగుల జీవన మనుగడకు వారి ప్రయాణానికి ఉపయోగపడే వాహనాల, పలు పరికరాల కల్పనలో అన్ని అర్హతలు ఉన్నా, ఏండ్ల తరబడి నిరీక్షించిన అర్హులైన దివ్యాంగులకు అన్యాయమే జరుగుతున్నదని, దివ్యాంగులు అర్హతలు ఉండి కూడా వాహనాలు రాక అనేక రకాల ఇబ్బందులకు లోనవుతున్నారని, వికలాంగుల స్వయం ఉపాధి అభ్యున్నతి కోసం కల్పించాల్సిన లోన్ల విషయంలో కూడా అర్హులకు అన్యాయమే జరుగుతుందని, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు ఇట్టి విషయమై నిర్లక్ష్యం చేయకుండా తగు ప్రణాళికలను సిద్ధం చేసి అర్హులందరికీ వాహనాలు అందేలా చూడాలని, పారదర్శకంగా వ్యవహరించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి విహెచ్పిఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్రు నాగేష్ లు డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలోని విహెచ్పిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి విహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగలి నాగేష్ అధ్యక్షత వహించగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ.. వికలాంగుల అభ్యున్నతి కోసం ఏర్పాటుచేసిన సంక్షేమ శాఖలు వికలాంగుల పక్షాన నిలుస్తలేవని అన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా



నాయకులు లింగాల ఘనపూర్ మండల కన్వీనర్ గడ్డం సోమరాజ్, విహెచ్.పి.ఎస్. జిల్లా ఉపాధ్యక్షులు కౌడగని మహేందర్, బచ్చన్నపేట మండల నాయకులు పత్తి సిద్దిరాములు, కొడకండ్ల మండల ఉపాధ్యక్షులు వెంకన్న, మంతపురి సోమయ్య, దేవరుప్పుల మండల నాయకులు ధరవత్తు స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీకి జీవో విడుదల పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**సైదాపూర్ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజవర్గం సైదాపూర్ మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీకి అధికారికంగా జీవో విడుదలకు కృషి చేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితేల సతీష్ కుమార్ కు మండల రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు, సైదాపూర్ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఆయన మండల కేంద్రంలో విలేకరులకు ఒక ప్రకటన విడుదల చేశారు. సైదాపూర్ మండల రైతులకు పంటల క్రయవిక్రయాలకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు చేసిన విజ్ఞప్తి మేరకు తక్షణమే స్పందించి మార్కెట్ను మంజూరు చేయడమే కాకుండా జీవో విడుదల చేయించడం ఎంతో హర్షనీయమన్నారు. మండల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు మండల ప్రజలు, రైతులు రుణపడి ఉన్నారని అన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో సర్పంచ్ల ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు చంద



శ్రీనివాస్, కాయిత రాములు, సింగిల్ విండో అధ్యక్షులు బిల్ల వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బెదిరకోట రవీందర్, నాయకులు ఏరుకొండ సుధీర్, రుద్రారపు రవితేజ, కిటకిట రాజులు ఉన్నారు.

## న్యూ కాకతీయ
# మోడల్‌స్కూల్‌లో నట్స్, సీడ్స్ డే

**హుజూరాబాద్ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** హుజూరాబాద్ స్థానిక న్యూ కాకతీయ మోడల్ స్కూల్ లో నట్స్, సీడ్స్ డే సందర్భంగా పిల్లలు వివిధ రకాల




నట్స్ మరియు సీడ్స్ తో వివిధ రకాల బొమ్మలను ఛార్ట్స్ పై అంటించి వాటికి నట్స్, సీడ్స్ తో అలంకరించి ప్రదర్శంపబడి జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ బత్తుల రాజ్ కుమార్ యాదవ్, డైరెక్టర్లు గోపాల్, వెంగళరావు ప్రిన్సిపల్ అశోక్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కంచనపల్లి లో డా. రంగోజీ కోటయ్య మృతి. నివాళులర్పించిన బి.ఎన్.ఆర్.కె.ఎస్. రాష్ట్ర ప్రచార కార్యదర్శి రసమల్ల కొమురయ్య, జనగామ జిల్లా అధ్యక్షులు వాతల యాదగిరి, కార్యదర్శి గోడిశాల ఐలేష్, ప్రచార కార్యదర్శి బొమ్మర్ల యాకయ్య, రఘునాథపల్లి మండల అధ్యక్షులు, సింగల్ విండో డైరెక్టర్ పశుల ఏలియా, ప్రధాన కార్యదర్శి పోకల శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు కొంగరి ఎల్లయ్య, గొంగల్ల యాదగిరి, మేడ కొమురయ్య, ప్యారవ్.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించండి

**జనగామ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, నిరంతరం రాజకీయాలు, ఎన్నికలతో కాలం వెళ్లదీస్తుందే తప్ప ఒక్కరోజు కూడా విద్యారంగంపై సమీక్ష నిర్వహించిన దాఖలాలు లేవని, ఇదే ప్రభుత్వ నిజ రూపమని టి.ఎస్.యు.టి.ఎఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు విమర్శించారు. శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన జనగామ మండల మహాసభ కు హాజరై మాట్లాడుతూ.... సంవత్సరాలు



గడుస్తున్నా మాటలతో మభ్య పెడుతున్నారే కానీ ఆచరణలో చిత్తశుద్ధి లేదని, విద్యారంగంలో అనేక ఖాళీలు భర్తీ కాకుండా ఉన్నాయని, ప్రమోషన్స్ ఇవ్వడం ద్వారా మరింత నాణ్యమైన విద్య అందించవచ్చు అని ,ప్రభుత్వం మాత్రం ఇది ఆర్థికపరం అయిన సమస్యగా మాత్రమే చూస్తుందని ఆయన అన్నారు. నాణ్యమైన విద్య అందించడం ద్వారా మాత్రమే ఈ సమాజం అభివృద్ధి దిశగా పయనిస్తోంది అన్నారు . అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రావు ఎన్నికల అధికారిగా వ్యవహరించి 2022-23 సంవత్సరానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జి. నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా జి. శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

# తడి, పొడి చెత్త వేరుపై అవగాహన

**జగిత్యాల అక్టోబర్ 22 (ప్రజామంటలు):** "స్వచ్ఛ్ భారత్ మిషన్ అర్బన్" కార్యక్రమములో భాగంగా ఈరోజు వార్డు నెం. 37 టాక్సీల హైస్కూల్ , 14వ వార్డ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు ఇంటి యందు తడి చెత్త



మరియు పొడి చెత్త వేరు చేయుటకు అవగాహన కల్పించిన మునిసిపల్ ఛైర్ పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్. ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు తమవంతు భాద్యతగా గృహిణిలు ఇంటి యందు పురపాలక సంఘ కార్యాలయము నుండి ఇవ్వబడిన ఆకుపచ్చ రంగు డబ్బలో తడి చెత్త (చెడిపోయిన కూరగాయలు, కోడి గుడ్డు బుర్రలు, పండ్ల తోక్కలు, వండిన వంటకాలు మొ.వి) నీలం కలర్ డబ్బలో పొడి చెత్త (పేపర్, ప్లాస్టిక్ గ్లాసులు, తర్మాకోల్, రబ్బర్, మొ.వి)ను వేరు చేసి ఆలా వేరు చేసిన తడి పొడి చెత్తను మునిసిపల్ పారిశుద్ధ్య వాహానానికి అందించి పర్యావరణానికి హాని కలిగించకుండా సహకరించుటకు కోరినారు.

### దీపావళి షాపింగ్ చేసిన

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

### క్యూఆర్ కోడ్‌తో పేమెంట్

**సికింద్రాబాద్ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి శనివారం స్థానిక బీజేపీ నాయకులతో కలసి మోండా మార్కెట్ ను



సందర్శించారు. ఈసందర్భంగా అక్కడ దీపావళి లక్ష్మీదేవి ప్రతిమలు, దీపాల ప్రమిదలను విక్రయిస్తున్న షాప్ వద్దకు వెళ్ళి వాటిని కొనుగోలు చేశారు. క్యూఆర్ కోడ్ తో లక్ష్మీదేవి ప్రతిమలు, ప్రమిదల బిల్లు డబ్బులను పేమెంట్ చేశారు.

### రూ. 2 లక్షల 50 వేల ఎల్ఓసి

## అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల అక్టోబర్ 22 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ 17వ వార్డ్ కి చెందిన తీరునగరి రమాదేవి బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతుండగా వారి ఆరోగ్య



పరిస్థితిని స్థానిక నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా నిమ్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2 లక్షల 50 వేల ఎల్ఓసి ని ఈరోజు రమాదేవి కుటుంబ సభ్యులకి అందజేసిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆవారీ శివ కేసరి బాబు, నాయకులు నాగరాజు తదితరులు ఉన్నారు.

### మైనర్ అమ్మాయిని వేధించిన

## వ్యక్తి అరెస్ట్, జైలు కు తరలింపు

**హుజూరాబాద్ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** హుజురాబాద్ పట్టణంలో ఈ నెల 18 తారీకు న 17 సంవత్సరాల బాలిక ను గణేష్ నగర్ కు చెందిన




సోయం కృపాకర్ (వయసు 22) అనే వ్యక్తి ప్రేమ పేరుతో వేధించినందుకు బాలిక తండ్రి అదే రోజున పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి శనివారం టౌన్ సి.ఐ. ఆదేశాల మేరకు ముద్దాయి కృపాకర్ ను అరెస్ట్ చేసి హుజురాబాద్ కోర్ట్ లో ప్రవేశ పెట్టగా కోర్ట్ వారు 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్ విధించగా కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. అసిఫ్ తెలిపారు.

### చౌటుప్పల్ ప్రచారంలో పాల్గొన్న

## జగిత్యాల వైశ్య సంఘం నాయకులు

**జగిత్యాల అక్టోబర్ 22 (ప్రజామంటలు):** మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో టిఆర్ఎస్ పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం



చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిఆర్ దేశాయ్ మాజీ మున్సిపల్ జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం చైర్మన్ జగిత్యాల, కిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయి బ్రాహ్మణ సంఘం ఐక్యవేదిక మరియు పోతం శెట్టి సతీష్ రాజు సీనియర్ న్యాయవాది మరియు పుల్లూరి సత్యనారాయణ అధ్యక్షులు జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం పాల్గొన్నారు.

# రోజ్గార్ మేళా ప్రారంభం

- 250 మందికి రైల్వే ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ
- ఏడాదిలో 10 లక్షల ఉద్యోగాల భర్తీ
- కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

**సికింద్రాబాద్ అక్టోబర్ 22 (ప్రజామంటలు ):** ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం రూ ఒక లక్షా 20 వేల కోట్ల నిధులను కేటాయించిందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. శనివారం దేశవ్యాప్తంగా రోజ్గార్ మేళాను ప్రధానమంత్రి నరేంద్రమోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించగా, బోయిగూడ లోని రైల్ కళారంగ్ భవన్ లో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, ఎంపీలు బండి సంజయ్, డా.కె.లక్ష్మణ్ లతో కలసి 250 మంది యువతీ, యువకులకు రైల్వే ఉద్యోగాల నియామక పత్రాలను అందచేశారు. ఈసందర్భంగా కొత్త ఉద్యోగులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. 5లక్షల ఉద్యోగాలను మహిళలకే ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రోజ్గార్ మేళా ప్రారంభం రోజున దేశవ్యాప్తంగా 75 వేల ఉద్యోగ నియామక పత్రాలను ఈ రోజు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మహిళలు రక్షణ, పోలీస్, బీఎస్ఎఫ్ లాంటి రంగాల్లో కూడ రాణిస్తూ మహిళా సాధికారత గొప్ప పురోగతిని సాధించిందన్నారు. స్మార్ట్ సిటీ మిషన్, పునరుజ్జీవం, పట్టణ పరివర్తన, అటల్ మిషన్ అందరికీ గృహాల






అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ...రూ 650 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను ఆధునీకరించుటకు రైల్వే శాఖ పనులు చేపట్టిందన్నారు. చర్లపల్లి రైల్వే శాటిలైట్ టెర్మినల్ పనులు కూడ పురోగతి లో ఉన్నాయన్నారు. రోజ్గార్ మేళా సందర్భంగా చేపట్టిన ఉద్యోగాల నియామక ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరిగిందని, ఇందులో నయాపైస కూడ అవినీతికి, పైరవీలకు తావు లేకుండా నిర్వహించబడిందన్నారు. రానున్న ఏడాదిలోగా దేశంలో మొత్తం 10 లక్షల ఉద్యోగాల భర్తీకి ప్రధానమంత్రి నరేంద్రమోడీ రోజ్గార్ మేళా పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. ఇందులో వసతి, లాంటి ఎన్నో పథకాలను ప్రధాని మోడీ ఆధ్వర్యంలో చేపట్టామన్నారు. 100 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునే 2047 వ సంవత్సరం వరకు భారత దేశం ప్రపంచంలోనే తిరుగులేని శక్తిగా నిలవడం ఖాయమని, ఇందుకోసం భారతీయులందరు కలిసి మెలిసి పనిచేస్తూ, ఐక్యంగా అభివృద్ధి సాధనకు ముందడగు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీలు బండి సంజయ్, డా.కే.లక్ష్మన్, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, బీజేపీ నాయకులు, రైల్వే శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిస్వాల్ కమిటీ నివేదికపై స్పందన ఏది..?

- రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బండి సంజయ్
- కేంద్రాన్ని చూసి రాష్ట్ర ప్రభుత్వం బుద్ది తెచ్చుకోవాలి
- గ్రూప్ వన్ పరీక్షల్లో మహిళల తాళిబొట్లు తొలగించడం దారుణం

**సికింద్రాబాద్ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని పేర్కొంటూ బిస్వాల్ కమిటీ ఇచ్చిన నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించకుండ, కాలాయాప చేస్తూ యువతకు అన్యాయం చేస్తుందని స్టేట్ బీజేపీ చీఫ్ బండి సంజయ్ కుమార్ అన్నారు. శనివారం ఆయన బోయిగూడలో మీడియాతో మాట్లాడుతూ.... ఏడాదిలో 10 లక్షల ఉద్యోగాలను కల్పించేందుకు ప్రధాని మోడీ రోజ్గార్ మేళా ను ప్రారంభించారని, మొదటి దశలో 75వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. గత 8 ఏండ్ల కాలంలో కేంద్రప్రభుత్వం దేశంలోని 7లక్షల 22వేల 311 మంది యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పించిందన్నారు. ఎలాంటి అవకతవకలు, అవినీతికి తావులేకుండా ప్రస్తుతం రోజ్ గార్ మేళా ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలను ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం నోటికి హద్దు, పద్దు ఉండదని, నోరు తెరిస్తే అన్నీ అబద్దాలే అని అన్నారు. విశ్వాల్ కమిటీ నివేదిక ఏమైందని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను గాలికొదిలేసిన సీఎం కేసీఆర్ తన ఇంట్లో మాత్రం ఐదుగురికి ఉద్యోగాలు కల్పించడం సిగ్గుచేటన్నారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్షల్లో మహిళల తాళి బొట్లు తొలగించి, పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం హిందువుల మనోభావాలను భంగం కలిగించడమే




నని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు ఉమేశ్ ఖండేల్వాల్, ఆనంద్ యాదవ్, పవన్ పటేల్, ప్రవీణ్ కుమార్, దిలారి లక్ష్మీ, నీరజ తదితరులు పాల్గొన్నారు.

### కళాశ్రీ ఆధ్వర్యంలో తపస్

# జిల్లా అధ్యక్షుడు దేవయ్యకు ఘన సన్మానం

**జగిత్యాల అక్టోబర్ 22 (ప్రజామంటలు):** ఉపాధ్యాయ వృత్తితో పాటు, సామజిక, సేవా రంగాల్లో బోనగిరి దేవయ్య అందిస్తున్న సేవలు అభినందనీయమని కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు అన్నారు. జగిత్యాలకు చెందిన కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు బోనగిరి దేవయ్య జగిత్యాల జిల్లా తపస్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా జగిత్యాల టిఎన్జిఓ కార్యాలయంలో ఆయనను ఘనంగా సత్కరించారు. కళాశ్రీ గుండేటి రాజు మాట్లాడుతూ.... ఉపాధ్యాయ సంఘాలలో చురుకైన పాత్రను పోషిస్తూ, కళా, సాహితీ రంగాలలో దేవయ్య చేస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు. దేవయ్య భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని రాజు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎన్న%శీ% కిషన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ద్యావర సంజీవ రాజు, టి ఆర్ ఎస్ నాయకులు వొళ్లెం మల్లేశం, పాత్రికేయులు సిరిసిల్ల వేణుగోపాల్, పెండెం మహేందర్, నాయకులు అక్కినపెల్లి కాశినాథం, గోల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో కౌన్సిలర్ కూతురు పద్మ, మునిసిపల్ సానిటరి ఇన్స్ పెక్టర్ బాల యెల్లం,



మెప్మా ఎ.ఓ. శ్రీనివాస్ గౌడ్, డి.ఎం.సి. సునిత, టి.ఎం.సి. రజిత, వార్డు ఆఫీసర్ ఎం. రాజశేఖర్, ఎంఐఎస్ ఆపరేటర్ చందు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, కమ్యునిటి ఆర్గనైజర్లు, రిసోర్స్ పర్సన్లు , పాఠశాలల యాజమాన్యం వీరి వెంట ఉన్నారు.

### అభివృద్ధిలో సనత్ నగర్‌ను

# 20 ఏండ్లు వెనక్కి తీసుకెళ్ళిన తలసాని

- అస్తవ్యస్తంగా తయారైన డ్రైనేజీ వ్యవస్థ
- మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ నిర్లక్ష్యం వలన సనత్ నగర్ నియోజకవర్గం అభివృద్ధిలో 20 ఏండ్ల వెనక్కి వెళ్ళిపోయిందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం ఆయన బన్సీలాల్ పేట డివిజన్ లోని గాంధీనగర్, రామస్వామి కాంపౌండ్, శ్రీనివాస నగర్, పద్మారావునగర్, బోయిగూడ, వెంకటపురం కాలనీలను స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలసి పర్యటించారు. ఈసందర్భంగా ఆయా కాలనీ వాసులు తమ ప్రాంతాల్లోని అధ్వాన్నంగా మారిన డ్రైనేజీ పైప్ లైన్లు, పారుతున్న మురికి నీటిని మర్రిశశిధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నియోజకవర్గంలోని ప్రజల మౌళిక వసతుల కల్పనపై దృష్టిపెట్టకుండ, కేవలం భూకబ్జాలు, సెటిల్ మెంట్లు, పనులపై కమిషన్ దందాల నిర్వహణకే పరిమితమయ్యారని విమర్శించారు. త్వరలో జలమండలి ఉన్నతాధికారులను కలిసి, ఆయా డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మర్రి శశిధర్ రెడ్డి స్థానికులకు హామినిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుంటి



సత్యనారాయణ, నాయకులు సి.పి.శంకర్, రఘునాథ్ గౌడ్, చంద్రపాల్ రెడ్డి, గుండ్రమ్ మల్లేశ్, పి.నరేందర్, కిరీటా, వికాస్, వి. సందీప్ ఆనంద్, గోపి శ్రీనివాస్, కె. నరేష్, బొజ్జ నర్సింగ్ రావు, పార్శి పరమేశ్, సనత్ వాళ్ళ వంశీ, గుండ్రమ్ రాకేశ్ పాల్గొన్నారు.

# పరామర్శ

**కొడిమ్యాల అక్టోబర్ 22 (ప్రజా మంటలు):** అనారోగ్యంతో బాధపడుతున్న కొడిమ్యాల మండలం పూడూర్ సర్పంచి యొక్క తల్లిని పరామర్శించిన కొడిమ్యాల మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు.



కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామ సర్పంచ్ యొక్క తల్లి అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ లోని ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించిన సర్పంచుల ఫోరం అఅధ్యక్షులు కృష్ణారావు వారికి మెరుగైన సేవలను అందించాలని డాక్టర్లను కోరారు. కార్యక్రమంలో కృష్ణారావు మరియు మల్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బీరయ్య టిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు రమేష్, టిఆర్ఎస్ పార్టీ మండల రైతు విభాగం అధ్యక్షులు బండి రాజేందర్ పాల్గొన్నారు.

### సెంథిల్ సీడ్స్ పత్తి పంట క్షేత్ర ప్రదర్శన

## అత్యధిక సంఖ్యలో హాజరైన రైతులు

**తరిగొప్పుల అక్టోబరు 22 (ప్రజామంటలు):** మండలంలో నర్సాపూర్ గ్రామంలో గుంటి భీమయ్య మరియు బుబ్బాల సంపత్ లు సాగు చేసిన సెంథిల్ సీడ్స్ కు చెందిన నామ్ కాట్ 614, నామ్ కాట్ 612 పత్తి పంట






ప్రదర్శన క్షేత్రాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ క్షేత్ర ప్రదర్శనకు తరిగొప్పుల నర్మెట్ట బొమ్మకూరు ఆగపేట, నర్సాపురం, అంకుశాపురం హనుమంతపూర్, మరియపురం మచ్చుపహాడ్ తదితర 25 గ్రామాల రైతులు పాల్గొన్నారు. దాదాపు 800 మంది రైతులు పంట ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కంపెనీ రీజినల్ మేనేజర్ టి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ నామ్ కాట్ 612, నామ్ కాట్ 614 పత్తి వెరైటీలు అధిక దిగుబడిని ఇస్తాయని, అన్ని రకాల తెగుళ్లను సమర్థవంతంగా తట్టుకుని ఎక్కువ దిగుబడిని ఇస్తాయని అన్నారు. పంట సాగుచేసిన భీమయ్య, సంతోష్ లు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి ఇచ్చాయని సంతోషం చేశారు. ఈ పత్తి వెరైటీ లు అన్ని రకాల తెగుళ్లను తట్టుకుంటు అధిక దిగుబడిని ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టెర్రిటరీ మేనేజర్ టి. కోటేశ్వరరావు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బి. నర్సింహులు, పి. గణేష్, పి. సురేష్, ఆర్. శ్రీకాంత్ మరియు రైతులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ కళాశాల విద్యార్థుల

## స్వాగతోత్సవ హంగామా

**గొల్లపల్లి అక్టోబర్ 22 (ప్రజామంటలు):** గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజున ప్రథమ సంవత్సరం విద్యార్థుల స్వాగతోత్సవ కార్యక్రమం హంగామాగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు




ప్రసంగించారు. ఉత్తమ విద్యకు పేదరికం అడ్డు రాదని సమాజంలో అనేకమంది పేద విద్యార్థులు పేదరికాన్ని జయించి నేడు అత్యున్నత విగ్రహం అధిరోహించాలని గొల్లపెల్లి మండల విద్యాధికారి జమున ఎస్సై దత్తాత్రేయ విద్యార్థులకు సూచించారు. తాము ఎంచుకున్న లక్షణ సాధన కు అనునిత్యం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కళాశాల లెక్చరర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ఆట పాటలతో హెూరెత్తించారు.

### కానిస్టేబుల్ కిషన్ రావుకు

## నివాళులర్పించిన ఎల్కతుర్తి పోలీస్లు

**ఎల్కతుర్తి అక్టోబర్ 22 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన కిషన్ రావు నక్సలైట్లు అమర్చిన బాంబు పేలి చనిపోయిన కిషన్ రావు కు ఘన నివాళి అర్పించి వారి తల్లిదండ్రులకు నూతన వస్త్రాలు సమర్పించి సన్మానం జరిపారు. ఇందులో ఏసీపీ శ్రీనివాస్,



సీ.ఐ. శ్రీనివాస్, ఎస్.ఐ. పరమేష్, పోలీస్ సిబ్బంది గ్రామ సర్పంచి సాంబమూర్తి, మాజీ సర్పంచ్ సంపత్ రావు పాల్గొన్నారు.

## టపాసులు వద్దు....దీపాలు మేలు..

### ఎస్.పీ కాలేజీ విద్యార్థుల ర్యాలీ

**సికింద్రాబాద్ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** పద్మారావు నగర్ లోని సర్దార్ పటేల్ డిగ్రీ, పీజీ కాలేజ్ లోఎన్.ఎస్.ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో కాలుష్య రహిత దీపావళి పండుగను నిర్వహించుకోవాలని విద్యార్థులు శనివారం ర్యాలీ



నిర్వహించారు. అందులో భాగంగా పద్మారావు నగర్ పరిసర ప్రాంతాలలో తిరుగుతూ టపాసులు కాల్చడం వలన పర్యావరణానికి జరిగే నష్టాలను తెలుపుతూ ప్ల కార్డులతో నినాదాలు చేశారు. ఈ దీపావళిని టపాసులతో కాకుండా దీపాల కాంతులతో నిర్వహించుకోవాలని అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. హేమలత వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. అమరనాథ శర్మ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ కే. బాబు, బి. రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అన్ని వర్గాల వారికి అందుబాటులో

## 'ఫార్చ్యూన్ టోయోటో కారు'

**సికింద్రాబాద్ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** టోలిచౌకీ లోని ఫార్చ్యూన్ టోయోటో షోరూమ్ లో హైబ్రిడ్ దంతరాశి అనే కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫార్చ్యూన్ గ్రూప్ సంస్థ డైరెక్టర్ నిరవ్ మోడీ ముందుగా బుక్ చేసిన వాహన దారులకు శు భాకాంక్షలు తెలియచేస్తూ, వాహన తాళాలను వారి చేతి మీదుగా కస్టమర్లకు



అందించారు. ఆయన మాట్లాడుతూ.... హైలెవెల్ బడ్జెట్ అనుగుణంగా వారితో పాటు మధ్యతరగతి కుటుంబీకులకు కారు కల నెరవేరే విధంగా లగ్జరీ టాప్ ఎండ్ కార్లను చాలా తక్కువ ధరలతో పెట్రోల్ ఇంధనంతో పాటు, ఎలక్ట్రిక్ చార్జింగ్ లతో ఎక్కువ మైలేజ్ అందించే విధంగా తయారుచేయడం జరిగిందన్నారు. ఆటోమేటిక్ చేంజ్ ఓవర్ కారును కొనుగోలు చేసిన వారికి ఎక్కువ సౌకర్యం అయినటువంటి ఇందులో అర్బన్ క్రుసేర్ హై రైడర్ మాస్ డెలివరీ అనే శీర్షికన వినియోగదారులకు న్యూ హై రైడర్ అర్బన్ క్రూసర్ వాహనం ఉందన్నారు. ఒకేసారి 20 మంది కస్టమర్లకు హై రైడర్ వాహనాన్ని అందజేయడం పట్ల ఫార్చ్యూన్ గ్రూప్ సంస్థ డైరెక్టర్ నిరవ్ మోడీ ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో నిరావ్ మోడీ,ఆశిష్ మోడీ,ఫార్చ్యూన్ గ్రూప్ డైరెక్టర్ రవి ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ రమణ కుసుం పాల్గొన్నారు




## ఇఫీలో 'ఆర్ఆర్ఆర్', 'అఖండ' సందడి

53వ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ)లో ఇండియన్ పనోరమా స్క్రీనింగ్‌కు ఎంపికైన సినిమాల జాబితాను శనివారం ప్రకటించారు. ఇందులో 25 ఫీచర్ ఫిలింస్, 20 నాన్ ఫీచర్ ఫిలింస్ ఉన్నాయి. వచ్చే నెల 20 నుంచి 28 వరకు గోవాలో ఇఫీ వేడుకలు జరగనున్నాయి. తెలుగు నుంచి రాజమౌళి దర్శకత్వంలో ఎన్టీఆర్, రామ్ చరణ్ హీరోలుగా నటించిన 'ఆర్ఆర్ఆర్', బాలకృష్ణ 'అఖండ' చిత్రాలు మెయిన్ స్ట్రీమ్ సినిమా సెలక్షన్ విభాగంలో ప్రదర్శనకు రానున్నాయి. ఫీచర్ విభాగంలో సినిమాబండి, ఖుదీరాంబోస్ ఎంపిక య్యాయి. తెలుగు రాష్ట్రాల నుంచి దర్శకులు ప్రేమ్‌రాజ్, వి.ఎన్.ఆదిత్యలు జ్యూరీ సభ్యులుగా వ్యవహరిస్తున్నారు.





## ఆర్టీఐని ప్రచారం చేయాలి

### డిగ్రీ విద్యార్థులకు ఆర్టీఐ అక్ట్ అవగాహన కార్యక్రమం

**ధర్మారం అక్టోబర్ 22 (ప్రజామంటలు):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లోని వివేకానంద డిగ్రీ కళాశాలలో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ (సిసిఆర్) సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్.టి.ఐ. 2005 చట్టం అమలు గురించి అవగాహన కార్యక్రమాన్ని సిసిఆర్ సంస్థ అధ్యక్షులు మంచికట్ల అనిల్ కుమార్ అధ్యక్షతన శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మారుమూల ప్రాంతాలకు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ అక్ట్) పై అవగాహన మరియు అవినీతి నిర్మూలన, సామాజిక అభివృద్ధి, అలాగే చట్టాలపై అవగాహన కోసం స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించే సరళిని విద్యార్థిని విద్యార్థులకు, కాలేజీ యజమాన్యం మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. తర్వాత ఆర్టీఐ చట్టంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై పరీక్ష నిర్వహించి, సిసిఆర్ సంస్థ తరపున వారికి ప్రోత్సాహక పత్రాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు సిసిఆర్ సంస్థ అధ్యక్షులు పలు సూచనలు చేసారు. సమాజంలో జరుగుతున్న అవినీతి నిర్మూలనకు, సమాజ అభివృద్ధికి, తమ గ్రామ – పట్టణ అభివృద్ధి కోసం సమాచార హక్కు చట్టాన్ని ఎలా ఉపయోగించాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, కాలేజీ యజమాన్యం, వివిధ జిల్లాలు – గ్రామాల నుండి వచ్చిన ప్రజలు, సిసిఆర్ సంస్థ అధ్యక్షులు మంచికట్ల అనిల్ కుమార్, స్టేట్ కమిటీ జాయింట్ సెక్రటరీ భూక్య చరణ్ కాంత్, పెద్దపల్లి జిల్లా సిసిఆర్




కమిటీ సభ్యులు గంధం ప్రశాంత్, నిమ్మ తిరుపతి, ఉమల్ల రాజేందర్, తాండ్ర సుమన్, మంచిర్యాల జిల్లా సిసిఆర్ కమిటీ సభ్యులు రాగుల రవి, జంగిలి సాగర్, కొండ నరేష్, జగిత్యాల జిల్లా సభ్యులు, అంకం భూమయ్య, ముస్కు అభిషేకర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా సభ్యులు తోట కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఎస్.ఆర్. శంకరన్,

## కొమురం భీమ్ జయంతి వేడుకలు

**జమ్మికుంట అక్టోబర్ 22 (ప్రజామంటలు):** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో శనివారం గురుకుల పాఠశాలల వ్యవస్థాపకులు ఐఏఎస్ ఎస్.ఆర్ శంకరన్, ఆదివాసి హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన కొమురం భీమ్ జయంతి వేడుకలు దళిత రత్న అవార్డు గ్రహీత టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల ప్రభాకర్ (ప్రభు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ.... 1984లో ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించాక దళిత ఆదివాసి అభ్యున్నతికి బాటలు వేసే అత్యంత సహసోపేత మైన నిర్ణయాలు ఎన్నో చేసిన ఎస్ఆర్ శంకరన్ ఒక్క సంవత్సరంలోనే దాదాపు 120 ప్రభుత్వ ఉత్తర్వు లను జారీ చేసి ఐఏఎస్ అధికారుల చరిత్రలో అరుదైన రికార్డ్ గా మిగిలిపోయారు. ఎస్సీ ఎస్టీ నిరుపేద బిడ్డలకు గురుకుల పాఠశాలలను 1984లో నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఒప్పించి సుమారు 50 నుండి 60 గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేసి వేలాది నిరుపేద బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించిన ఘనత ఆయనకే దక్కింది అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్, కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ కోడిగుటి మొగిలయ్య, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, నోముల



కేశవరెడ్డి, జీడి లక్ష్మణ్, అంబాల (పల్లె) రాజయ్య, తెరాస నాయకులు అంబాల రాజు, బండారి ప్రశాంత్, మార్క స్వరాజ్ మహమ్మద్ బషీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### వావిలాలపల్లి నాయీబ్రాహ్మణ

## సంఘ భవనంలో ధన్వంతరి వేడుకలు

**కరీంనగర్ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** శనివారం నగర నాయీబ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో ఉదయ నగర్ వావిలాలపల్లి సంఘ భవనంలో కులదైవం వైద్య నారాయణ ఉపాధ్యక్షులు తమ్మునూరి కుమార్ నాయీ, నాగవల్లి రాజేష్ నాయి ,జిల్లా కార్యదర్శి సొన్నయిాల స్వామి నాయి, నగర ఉపాధ్యక్షులు సమ్మెట శ్రీనివాస్ నాయీ, జంపాల బిక్షపతి నాయి,



ధన్వంతరి నాయీ బ్రాహ్మణుల (వైద్య బ్రాహ్మణులు) కులానికి మూలపురుషుడి జయంతి వేడుకలు నగర అధ్యక్షుడు జంపాల సంపత్ నాయీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు నీలం మొండయ్య నాయీ, పగడాల జయరాం నాయీ, నగర ప్రధాన కార్యదర్శి కంది వెంకటేష్ నాయి, జిల్లా అందుర్తి హరిప్రసాద్ నాయి, సూరంపల్లి సంజీవ్ నాయీ, జనగామ వెంకటేష్ నాయీ, సహాయ కార్యదర్శి నీలిగొండ ఉమా మహేష్ నాయీ, మందల హరికృష్ణ నాయీ ప్రచార కార్యదర్శులు ఓరుగంటి వేణునాయి, పయ్యావుల మహేష్ నాయీ, సలహాదారులు గడ్డం రాములు నాయీ తదితరులు పాల్గొని విజయవంతం చేసినారు.

## బీ.సీ.లకు అగ్రవర్ణాల పార్టీలు

- ఎన్నటికీ అద్దె కొంపలే
- కన్వీనర్ - బీసీ రాజ్యాధికార సమితి, దాసు సురేశ్

**హైదరాబాద్ అక్టోబర్ 22 (ప్రజామంటలు):** అగ్రవర్ణ నాయకత్వంలో నడిచే పార్టీలు ఎప్పటికైనా బీసీలకు అద్దె కొంపలేనని బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేశ్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు..ప్రస్తుత రాజకీయ వాతావరణంలో బీసీ లకు సముచిత ప్రాధాన్యత దక్కడం లేదని అందుకే విస్తృతంగా బీసీ నాయకుల వలసలు కొనసాగుతు ఉన్నాయని పేర్కొన్నారు. బీసీలు రాజకీయ బానిసలు కాదని వారి ఆత్మాభిమానాన్ని అవకాశాలతో, డబ్బుతో కొనాలనుకునే ఆలోచనలను యికకైనా ప్రధాన పార్టీలు మానుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు సహితం ఈ విషయాన్ని పునః పరిశీలన చేసుకొని ఆయా పార్టీలలో దీర్ఘ కాలంగా



పనిచేస్తున్న బీసీ నాయకులకు సరైన ప్రాతినిధ్యం కల్పించా లన్నారు. బీసీ నాయకులు సహితం అగ్రవర్ణ పార్టీలపై ఆధారపడటం మాని ప్రజలకు చేరువయి ఇతర బీసీ నాయకులతో సంఘటితమై ప్రత్యా మ్నాయ రాజకీయ పార్టీలను నిర్మించడంపై దృష్టి పెట్టాలన్నారు. పట్టుదల తో కృషి చేస్తే బీసీ రాజ్యం ఎంతో దూరంలో లేదని తెలిపారు.

### ఒక్క మంచి లక్షణం

## లేదన్నారు

సినీ కెరీర్‌లో ఎన్నో చేదు అనుభవాలు ఎదురయ్యాయని చెప్పింది బాలీవుడ్ తార కత్రినా కైఫ్. కేవలం ఒకే ఒక షాట్ చిత్రీకరణ తర్వాత తనను 'సాయా' అనే సినిమా నుంచి తొలగించారని కత్రినా గుర్తు చేసుకుంది. కత్రినా మాట్లాడుతూ.. 'నా కెరీర్ తొలిరోజుల్లో 'సాయా' అనే చిత్రంలో నటించాను. ఒక షాట్ చిత్రీకరణ తర్వాత సినిమా నుంచి తొలగించారు. నటికి ఉండాల్సిన ఒక్క మంచి లక్షణం కూడా నాలో లేదన్నారు. ఆ రోజుతో నా కెరీర్ ముగిసిందని బాధపడ్డా. అయితే ఈ అవమానాల మధ్య నటిని కావాలన్న లక్ష్యాన్ని వదులుకోలేదు. తిరస్కారాలు తట్టుకుని నిలబడ్డా కాబట్టే దాదాపు రెండు దశాబ్దాల నట ప్రస్థానం సాగిస్తున్నా' అని చెప్పింది.





## వెంకీ మామ గెస్ట్ రోల్ ఇంపాక్ట్ చూపించిందా?

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన లేటెస్ట్ రొమాంటిక్ ఫాంటసీ మూవీ 'ఓరి దేవుడా!'. తమిళంలో అశోక్ సెల్వన్ రితికా సింగ్ వాణి భోజన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'ఓ మై కడవులే' ఆధారంగా ఈ మూవీని రీమేక్ చేశారు. ఇందులోని కీలక అతిథి పాత్రలో దేవుడిగా మక్కల్ సెల్వన్ వెర్సటైల్ ఆర్టిస్ట్ విజయ్ సేతుపతి నటించాడు. తను చేసిన పాత్రనే తెలుగులో విక్టరీ వెంకటేష్ పోషించిన విషయం తెలిసిందే. రీసెంట్ గా ఈ శుక్రవారం విడుదలైన 'ఓరి దేవుడా' బాగుందనే టాక్ ని సొంతం చేసుకుంది. తమిళ వెర్షన్ కు దర్శకత్వం వహించిన అశ్వత్ మారిముత్తు తెలుగు రీమేక్ కు దర్శకత్వం వహించాడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సమర్పణలో పీవీపీ సినిమా నిర్మించిన ఈ మూవీలో ఎప్పుడైతే వెంకీ మామ నటిస్తున్నాడని న్యూస్ బయటికి వచ్చిందో అప్పటి నుంచే ఈ ప్రాజెక్ట్ పై ప్రేక్షకుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. అయితే వెంకటేష్ నటిస్తున్న విషయాన్ని మాత్రం మేకర్స్ బలంగా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లలేకపోయారు. కారణం ఈ మూవీ ప్రమోషన్స్ లో విక్టరీ వెంకటేష్ పెద్దగా పాల్గొనకపోవడమే. బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్ తో కలిసి 'కిసీకీ భాయ్ కిసీకీ జాన్' అనే మూవీలో వెంకటేష్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఆ కారణంగానే ఈ మూవీ



ప్రమోషన్స్ కి పెద్దగా హాజరు కాలేకపోయాడట. అదే ఈ సినిమా వసూళ్లపై తీవ్ర ప్రభావాన్ని చూపించింది. పోస్టర్లలో ప్రధానంగా వెంకటేష్ ని చూపించే ప్రయత్నం చేసినా తనది గెస్ట్ రోల్ అని తేలడంతో చాలా వరకు ఫ్యాన్స్ కూడా నిరుత్సాహానికి గురయ్యారు. వెంకీ పాత్ర ఫస్ట్ హాఫ్ కె పరిమితం కావడం.. ఆ తరువాత క్లైమాక్స్ లో మాత్రమే కనిపించడంతో అభిమానులు కొంత వరకు అసంతృప్తికి లోనయ్యారు. అయితే ఓవరాల్ గా ఈ మూవీకి వెంకీ మామ క్యారెక్ట్ వల్లే సినిమాకు క్రేజ్ ఏర్పడటంతో ఫ్యాన్స్ కొంత వరకు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారట. ఆ కారణంగానే విశ్వక్ సేన్ ఫ్యాన్స్ తో కలిసి వెంకీ మామ ఫ్యాన్స్ థియేటర్ల వద్ద రిలీజ్ రోజు హంగామా చేయడంతో 'ఓరి దేవుడా' విషయంలో వెంకీ మామ ఇంపాక్ట్ చూపించాడని క్లారిటీ వచ్చేసింది. అయితే ప్రమోషన్స్ లో వెంకటేష్ పాల్గొని వుంటే ఆ ఇంపాక్ట్ వేరేగా వుండేదని ఓపెనింగ్ కలెక్షన్స్ ఓ రేంజ్ లో వుండేవని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి అంతేగా..అంతేగా..



### 'డార్లింగ్' బర్త్ డే స్పెషల్..

## ఫ్యాన్స్ ఫిదా కావాల్సిందే..!

డార్లింగ్ ప్రభాస్‌కు పుట్టినరోజు .సాధారణంగా ప్రభాస్ పుట్టిన రోజంటే ఓ రేంజులో హంగామా ఉంటుంది. అయితే ఈసారి ప్రభాస్ తన పుట్టిన రోజు వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. తన పెద్దనాన్న కృష్ణంరాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో ప్రభాస్ కొన్నిరోజులు షూటింగులకు దూరంగా ఉన్నారు. ఇక రేపటితో డార్లింగ్ ప్రభాస్ కు 43ఏళ్లు నిండనున్నాయి. అయితే ఈసారి పుట్టిన రోజు చేసుకోవడం లేదని ప్రభాస్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. అయితే ఫ్యాన్స్ మాత్రం సోషల్ మీడియాలో ప్రభాస్ బర్త్ డేను తమదైన శైలిలో ట్రెండ్ చేస్తున్నారు. ఈక్రమంలోనే ఫ్యాన్స్ ను ఖుషీ చేసేలా ప్రభాస్ తో సెట్స్ పై ఉన్న దర్శకులు క్రేజీ అప్డేట్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఈమేరకు వైజయంతి బ్యానర్ ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్న 'ప్రాజెక్టు కే' నుంచి ఓ స్పెషల్ అప్డేట్ ఉంటుందని ప్రకటించింది. ఈ మూవీలో ప్రభాస్ కు జోడిగా దీపిక పదుకోన్ నటిస్తోంది. కీలక పాత్రలో బిగ్ బీ అమితాబ్ నటిస్తున్నారు. దీంతో 'ప్రాజెక్ట్ కే' నుంచి ఎలాంటి అప్డేట్ ఉంటుందనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఆదిపురుష్ టీం సైతం ప్రభాస్ పుట్టిన రోజున ఓ సర్ ప్రైజ్ ఇవ్వనుందని తెలుస్తోంది. ఒక స్పెషల్ పోస్టర్ ను విడుదల చేసి ఫ్యాన్స్ ట్రీట్ ఇవ్వాలని మేకర్స్ భావిస్తున్నారు. కాగా ఇటీవల 'ఆదిపురుష్' నుంచి విడుదలైన టీజర్ పై మిశ్రమ స్పందన వచ్చింది. దీంతో ఈ స్పెషల్ పోస్టర్ ద్వారా ఫ్యాన్స్ ను అలరించాలని నిర్మాతలు భావిస్తున్నారు. దర్శకుడు ప్రశాంత్ నీల్ డార్లింగ్ ప్రభాస్ కాంబినేషన్లో 'సలార్' మూవీ తెరకెక్కుతోంది. ఈ మూవీ నుంచి చాలారోజులుగా ఎలాంటి అప్డేట్స్ లేవు. అయితే రేపు ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా 'సలార్ ' నుంచి కూడా ఓ క్రేజీ అనౌన్స్ మెంట్ ఉంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. దర్శకుడు మారుతి సైతం ప్రభాస్ తో చేయబోయే తన సినిమా గురించి అప్డేట్ ఇచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీంతో రేపు డార్లింగ్ ఫ్యాన్స్ ను ఎక్కువగా ఎవరూ సర్ ప్రైజ్ చేస్తారనే ఆసక్తికరమైన చర్చ అభిమానుల్లో నడుస్తోంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com